# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 20, డిసెంబర్ 2025 16 పేజీలు





2వ పేజీలో...

## రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



2 లో..

# రెండేండ్ల కాలంలో ఎంతో.. అభివృద్ధి చేశాం

బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి

ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం నూతన రేషన్ కార్డులు అందజేశాం

ప్రజలు ఎక్కువమంది కాంగ్రెస్ సర్పంచులను గెలిపించినారు

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరుస్తున్న తీరుకు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు నిదర్శనమని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశం, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయంపై,, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య తో కలిసి మాట్లాడారు.

జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మెజారిటీ స్థాయిలో విజయం సాధించి తమ ప్రభుత్వ పనితీరుకు అద్ధం పట్టారని అన్నారు. గత దశాబ్ద కాలంలో నేనే రాజు,

## సిరిసిల్ల గడ్డపై ఎగిరింది..

# గులాబీ జెండా..

ప్రజాధనం ఎవరి అత్త సొమ్ము కాదు

రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

సిరిసిల్ల గడ్డపై ఎగిరింది గులాబీ జెండా అని 80 సర్పంచ్ పదవులను కైవసం చేసుకున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల ఖీఆత్మీయ సమ్మేళనంఖిలో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులను అభినందించడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తలకు సమరశంఖం పూరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అధికార పార్టీ దౌర్జన్యాలను ఎదుర్కొని సిరిసిల్ల నియోజకవర్గంలోని 117 గ్రామ పంచాయతీలకు గాను





2 లో..



# గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

ధర్మపురి పట్టణానికి మాస్టర్ ప్లాన్..

గోదావరి పుష్కరాల ప్రణాళికపై ప్రాథమికంగా సమీక్షించిన జిల్లా కలెక్టర్




2 లో..

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: జూలై 2027లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు

## రెండు సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చేశాం

(మొదటి పేజీ తరువాయి..)

నేనే మంత్రి అన్నట్టుగా టిఆర్ఎస్ అగ్ర నాయకులు వ్యవహరించి, రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి ప్రజలపై ఆర్థిక భారం మోపి, పైగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుపై విమర్శల వర్షం గుప్పిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినప్పటికీ ప్రజలు అవేవీ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు హామీల్లో నాలుగు ప్రధానమైన అంశాలను అమలు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేసే దిశలో ముందుకు వెళ్లేందుకే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తమ పనితీరును ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వ్యవహరిస్తున్న తీరుపై ఆదరించి విజయం కట్టబెట్టారన్నారు. గత బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో ప్రశ్నించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకులపై అనేక కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ కి పోటీ చేసే అభ్యర్థులను ఒకరినైనా ఇబ్బంది పెట్టలేదని ప్రతి గ్రామంలో స్వేచ్ఛ బుద్ధి పోటీ చేసి గెలుపొందారని కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ప్రజాప్రతినిధులు గాని ఎవరిపై ఇలా దాడులు చేయడం గాని ఇబ్బందులు పెట్టడం గాని కేసులు నమోదు చేయడం గాని చేయలేదని పేర్కొన్నారు గతంలో టిఆర్ఎస్ పార్టీ హయాంలో అనేక దాడులు సర్పంచికి పోటీ చేస్తే చేయనీయకపోవడం పోలీస్ కేసులు నమోదు చేయడం దౌర్జన్యాలు చేశారని పేర్కొన్నారు పనిచేస్తుందని అందులో భాగంగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ఆమని అందులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సన్న బియ్యం అందజేయడం నూతన రేషన్ కార్డులు అందజేయడం ఇలా అనేక బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నూతన పథకాలు ప్రవేశపెట్టి అందజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దినేష్ గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్కీ శాంతిరెడ్డి, ధర్మారం మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సిరిసిల్ల గడ్డపై ఎగిరింది గులాబీ జెండా..

(మొదటి పేజీ తరువాయి..)

80 చోట్ల బీఆర్ఎస్ మద్దతుదారులు అఖండ విజయం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గ్రామాలు తిరిగినా, ప్రలోభాలకు గురిచేసినా క్షేత్రస్థాయిలో ప్రజలు కేసీఆర్ గారి నాయకత్వం వైపే మొగ్గు చూపారని ఆయన వివరించారు. ముఖ్యంగా గంభీరావుపేట వంటి మండలాల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోవడం ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సర్పంచులను బెదిరించడంపై స్పందిస్తూ, ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సొమ్ము అని, అది ఎవరి అత్త సొమ్ము కాదని కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చే నిధులను ఆపే అధికారం ఏ ఎమ్మెల్యేకు గానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గానీ లేదని స్పష్టం చేశారు. "ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వం, నిధులు ఆపేస్తాం" అని చిల్లర మాటలు మాట్లాడే వారిని ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు.గత పదేళ్లలో కేసీఆర్ గారు ఖిపల్లె ప్రగతిఖి ద్వారా గ్రామాలను నందనవనాలుగా తీర్చిదిద్దారని, నేడు కాంగ్రెస్ పాలనలో కనీసం ట్రాక్టర్లలో డీజిల్ పోయించే పరిస్థితి కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఈడీ బల్బులు మార్చే దిక్కు లేక పల్లెలు చీకటిమయమవుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ సాధించిన విజయాన్ని చూసి భయపడే రేవంత్ రెడ్డి ఇప్పుడు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను వాయిదా వేయాలని చూస్తున్నారని ఆరోపించారు.సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామాల మధ్య ఉన్న చిన్నపాటి విభేదాలను పక్కన పెట్టి, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ ప్రతిష్ట కోసం కార్యకర్తలంతా ఐకమత్యంగా పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. 117 పంచాయతీల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలను క్లస్టర్ల వారీగా సమీక్షించుకొని గెలుపు దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నాయకులకు సూచించారు. గెలిచిన ప్రజాప్రతినిధులకు సంక్రాంతి తర్వాత వారి హక్కులు, బాధ్యతలపై ప్రత్యేక శిక్షణ (వర్క్‌షాప్స్) ఏర్పాటు చేస్తామని, పార్టీ వారికి కొండంత అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్రావు , మాజీ జెడ్పి చైర్ పర్సన్ లు న్యాలకొండ అరుణ, తుల ఉమా, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్లి రామ్మోహన్, గూడూరు ప్రవీణ్ స్థానిక నాయకులు మరియు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం బొగ్గు గని ప్రాజెక్ట్ పై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్ , బుధవారం పేట రామయపల్లి, కమానుపూర్ మండలంలోని జూలపల్లి ములకలపల్లి వకీల్ పల్లి గ్రామాల సమీపంలో 4326 హెక్టార్ల విస్తీర్ణంలో 21 మిలియన్ టన్నుల ఓపెన్ కాస్ట్ బొగ్గు మైనింగ్ కొరకు రూపొందించిన డిపిఆర్ పై ప్రజాభిప్రాయ సేకరణ స్వీకరిస్తున్నామని అన్నారు. రాబోయే 40 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తికి ఇబ్బందులు కలగకుండా, రామగుండంలో నూతనంగా ఏర్పాటు అయ్యే తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేసేందుకు ఉపయోగపడేలా ఈ ఓపెన్ కాస్ట్ మైనింగ్ పనిచేస్తుందని అన్నారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పై ప్రజలు, వివిధ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అందించిన అభ్యంతరాలు సూచనలు సలహాలను నమోదు చేసి పర్యావరణ మంత్రిత్వ శాఖ న్యూ ఢిల్లీ కి నివేదిక అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డిఒ సురేష్, ఈఈ పొల్యూషన్ బోర్డు బిక్షపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)




ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని పుష్కరాలపై కలిసి చేపట్టిన ప్రాథమిక సమీక్షలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సంబంధిచిన అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 2027లో జులై 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులకు సూచించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ , డిపివో రఘువరన్, ఆర్డీవో మధుసూదన్,శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, రేవంత్, జిల్లా సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అలర్ట్..!

**- మొబైల్ యాప్ ద్వారానే యూరియా బుకింగ్**

**- నేటి నుంచి తొమ్మిది జిల్లాల్లో అమలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రైతులు ఇకపై మొబైల్ యాప్ ద్వారానే యూరియా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని, మొదటి విడతగా నేటినుంచి జనగామ జిల్లాతో పాటు తొమ్మిది జిల్లాల్లో ఇది అమలు చేసేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. వ్యవసాయ రంగంలో పారదర్శకతను పెంచేందుకు, ఎరువుల పంపిణీని క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై రైతులు యూరియాను కేవలం మొబైల్ అప్లికేషన్ ద్వారానే బుక్ చేసుకోవాలని స్పష్టం చేసిందన్నారు. మాన్యువల్ లేదా ఆఫ్‌లైన్ బుకింగ్‌లకు ఇకపై అనుమతి ఉండదన్నారు.

**– తొలివిడతలో ఎంపిక చేసిన జిల్లాలు...:** మొదటి విడతకింద రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది జిల్లాల్లో ఈ యాప్ సేవలను ప్రారంభించారని, వాటిలో జనగామ, ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, మహబూబ్‌నగర్, వికారాబాద్, కరీంనగర్ జిల్లాలు ఉన్నాయన్నారు.

**– మొబైల్‌యాప్ ద్వారా పంపిణీ ముఖ్య ఉద్దేశం...:** యూరియా పంపిణీలో అక్రమాలను అరికట్టడం, దుర్వినియోగాన్ని నివారించడం, అర్హులైన ప్రతీరైతుకు సకాలంలో ఎరువులు అందేలా చూడటమే ఈ డిజిటల్ విధానం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఈ అడుగు వేసినట్లు అధికారులు తెలిపారు.సహాయం కోసం హెల్ప్‌లైన్ నంబర్ 8977745512 ను సంప్రదించాలని, యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో రైతులకు ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా లేదా ఫిర్యాదులు ఉన్నా సంప్రదించవచ్చునన్నారు. రైతులందరూ ఈ మార్పును గమనించి, ప్రభుత్వం అందించిన మొబైల్ యాప్ ద్వారానే తమ యూరియా అవసరాలను తీర్చుకోవాలని సూచించారు.

## కరకట్ట నిర్మాణంతో వరద ముంపు నివారణ

**హామీలను నెరవేర్చ డమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సీతక్క**

ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 19:

మండలంలోని భూటారం గ్రామ సమీపంలోని జంపన్న వాగు కరకట్ట నిర్మాణంతో వరద ముంపు నుంచి నివారణ లభిస్తుందని పంచాయతీరాజ్ !! గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.భూటారం గ్రామంలో శుక్రవారం మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 500 మీటర్ల పొడవు తో 195.00 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న జంపన్న వాగు కరకట్ట నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని అన్నారు భూటారం గ్రామానికి సమీప జంపన్న వాగు నుంచి తరచూ వరద ముంపు ఉండేదని గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 1 కోటి 95 లక్షల రూపాయల నిధులతో 500 మీటర్ల పొడవుతో కరకట్ట నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. కరకట్ట నిర్మాణంతో గ్రామానికి వరద ముంపు నుంచి విముక్తి కలుగుతుందని, నాణ్యత ప్రమాణాలను అత్యంత పటిష్టంగా కరకట్ట నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూటారం ప్రజల వరద ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం అనేక విధాలుగా ఆలోచించడం జరిగిందని ప్రజలకు మేలు జరిగే విధంగా గ్రామాన్ని వేరే ప్రాంతానికి తరలించాల్సి వస్తుందా లేక ప్రత్యామ్నాయంగా ఇతర ఆలోచనలు చేసినపుడు గ్రామ సమీప జంపన్న వాగు వరద ఉధృతికి తగ్గట్టుగా కరకట్ట నిర్మాణం చేయాలని దానికోసం గ్రామస్తుల సలహాలు సూచనలు మేరకు 500మీటర్ల పొడవుతో కరకట్ట నిర్మాణం చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

# భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

**4,000 జరిమానా.. కీలక తీర్పును వెలువరించిన**

**పి ఆర్ డి జిల్లా సెషన్స్ జడ్జి రత్న పద్మావతి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

నేరం చేసిన ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు: జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ జగిత్యాల బ్యూరో జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లం రాజేశ్వరి అనే మహిళ కు స్టంభంపల్లి గ్రామానికి చెందిన బొల్లం జగదీష్‌ను 2016 సంవత్సరంలో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, బొల్లం జగదీష్ గత కొంతకాలంగా మద్యం వ్యసనానికి బానిసై ఎటువంటి పని చేయకుండా తిరుగుతూ, కుటుంబ బాధ్యతలను నిరక్ష్యం చేయడంతో పాటు భార్యపై అనవసర అనుమానాలు పెంచుకుంటూ మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేశాడని విచారణలో తేలింది. ఈ విషయంలో బాధితురాలి కుటుంబ సభ్యులు గతంలో పలుమార్లు జగదీష్‌కు నచ్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. ఈ నేపథ్యంలో తేది: 30032023, తెల్లవారు జామున సుమారు 3:15 గంటల సమయంలో, బొల్లం జగదీష్ తన భార్య రాజేశ్వరిపై పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేయడం జరిగింది. మృతురాలి అన్న ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్ మరియు రమణమూర్తి గార్లు కేసును దర్యాప్తు చేసి నిందితుడు జగదీష్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈరోజు ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) మరియు కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా, సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీమతి రత్న పద్మావతి గారు, నిందితుడు బొల్లం జగదీష్‌పై నేరం రుజువైనట్లు నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు ..4,000/ జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో పీపీగా మల్లికార్జున్, దర్యాప్తు అధికారులుగా ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్, రమణమూర్తి, సి ఎం ఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ఎం. కిరణ్ కుమార్ మరియు కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్‌లు గౌరవ కోర్టుకు కీలకమైన సాక్ష్యాధారాలను సమర్పించి నిందితుడికి శిక్ష పడేలా ముఖ్యమైన పాత్ర పోషించారు.

## హర్షవర్ధన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన హర్షవర్ధన్ అనే విద్యార్థి క్యాన్సర్ వ్యాధితో మృతి చెందడం పట్ల తెలంగాణ తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జి. రాజేశం గౌడ్ , ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తుల ఉమ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య మేడిపల్లి మాజీ జెడ్పిటిసి అడ్డగట్ల లలిత కలిసి హర్షవర్ధన్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, హర్షవర్ధన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు. యువ వయస్సులోనే హర్షవర్ధన్ మృతి చెందడం సమాజానికి తీరని లోటని, ఈ ఘటన ప్రతి ఒక్కరినీ కలచివేసిందని వారు పేర్కొన్నారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ప్రజాప్రతినిధులు భరోసా ఇచ్చారు.

## రాష్ట్ర విద్య సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**



ఈ నెల 28,29 తేదీలలో జనగామలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్యోపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న విద్య సదస్సు పోస్టర్ ఆవిష్కరణ జిల్లా విద్యాధికారి కె. రాము ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. జిల్లాను విద్య శాఖలో అన్నింటిలో ముందు నిలపాలన్నారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు డా. టి. శ్రీనివాస్, కార్యదర్శులు శ్రీధర్, బల్ల సత్యనారాయణ, నరేష్, రవి కుమార్, నాగరాజు, తిరుపతి, జయంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు..

## బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయుటకు సిద్ధం

**డిప్యూటీ రిజనల్ హెడ్ శ్రీలత**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**



అర్బన్ మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయుటకు యుబిఐ సిద్ధంగా ఉన్నది అర్హులైన ఎస్ హెచ్ జి సంబందించిన లోన్ ప్రాసెస్ ఈ నెల 24 తేదీలోపు పంపాలని కోరారు. పిఎం వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ పథకము క్రింద వీధి వ్యాపారులకు రుణాలు మంజూరికి సమర్పించిన దరఖాస్తులు పరిశీలించి వెంటనే మంజూరు చేయుటకు కృషి చేస్తామని డిప్యూటీ రిజనల్ హెడ్ శ్రీలత తెలిపారు. ఎస్ హెచ్ జి గ్రూప్ రుణాలు లక్ష్యానికి అనుగుణముగా మంజూరి చేసిన రిసోర్స్ పర్సన్ లను అభినందించారు. ఈ సందర్భంగా మెప్మా ఏ ఓ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్ హెచ్ జి రుణాలు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని, వీధి వ్యాపారులు రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి రుణాలు మంజూరి చేయాలనీ యు బి ఐ బ్యాంకర్లను కోరారు. అనంతరం ఎల్ డి ఎంరాంకుమార్ మాట్లాడుతూ పట్టణములోని యూబి ఐ బ్యాంకుల లో ఎస్ హెచ్ జి రుణాల లక్ష్యానికి అనుగుణంగా కృషి చేసిన మెప్మా టి ఎం సి రజిత, ఆర్ పి లను అభినందించారు. ఈ బ్యాంకర్ల సమావేశానికి పట్టణములోని యు బి ఐ బ్యాంకు మేనేజర్లు భైరవ్ నాథ్, విశాల్, ప్రీతం, ప్రశాంత్, మెప్మా టి ఎం సి రజిత, మెప్మా ఆర్ పి లు, డి ఈ ఓ మమతా తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ప్రమాద బీమా అందజేత

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రభాత వార్త కోనరావుపేట:**

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా ధృవీకరణ పత్రాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అందజేశారు కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కూన తిరుపతి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో అతడి భార్య కూన లావణ్య కు బ్యాంక్ ఖాతాల్లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం గ్రూప్ ప్రమాద బీమా కింద రూ. ఐదు లక్షల ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా ధృవీకరణ పత్రాలను మృతుడి భార్యకు ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడ్డ మత్స్యకారుడు



**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన దుబ్బాక నడిపి నరసయ్య ( 55) మత్స్యకారుడు చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడ్డ సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది, మల్యాల మండలం నూక పల్లి వరద కాలువ వగ్దురువారం వల పట్టుకొని చేపల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలువలో జారిపడగా వలలో చిక్కుకొని మృతి చెందాడు, కాగా, ఇంటి నుండి వెళ్లిన నరసయ్య ఆచూకీ కోసం అతని కుటుంబ సభ్యులు గాలించగా వరద కాలువ వద్ద మృతదేహాన్ని శుక్రవారం గుర్తించగా, మృతుని కుమారుడు నరేష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## గట్టుబూత్కూర్ దేవాలయాలలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ

**గంగాధర, ప్రభాత వార్త:**



మండల కేంద్రంలోని గట్టు బతుకురు గ్రామంలో పెద్దమ్మ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి దేవాలయంలోని ఆరు గ్రాముల బంగారు పుస్తెలు, ఇత్తడి పళ్లెం ఇత్తడి ప్రదిమలు హారతి దొంగలించారని వీటి విలువ సుమారుగా 20వేల వరకు ఉంటుంది ఇదే రోజు ఎల్లమ్మ దేవాలయంలో కూడా గుర్తుతెలియని వ్యక్తులు దేవాలయంలోని ఏడు గ్రాముల బంగారు పుస్తెలు ఒక ముక్క పోగు ఇత్తడి హారతి ప్లేట్లు రెండు ఇత్తడి ప్రతిమలు దొంగలించడం జరిగిందని సుమారుగా 22 వేల వరకు ఉంటుంది అని ఈ దొంగతనాలపై గంగాధర ఎస్సై వంశీకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కొండపలకల గ్రామానికి చెందిన మాదాసు రాములు (55) అనే వ్యక్తి లివర్ వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపలకల గ్రామానికి చెందిన మాదాసు రాములు లివర్ వ్యాధితో గత కొద్ది మాసాలుగా బాధపడుతూ, ఎన్ని ఆస్పత్రిలు తిరిగిన రోగం నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఊరివేసుకొని ఆత్మ తీసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు మానకొండూరు సిఐ సంజీవ్ తెలిపారు

## దుస్సా జనార్ధన్‌కు మహిళ న్యాయవాదుల మద్దతు

**హన్మకొండ బ్యూరో. డిసెంబర్ 19:**

రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న దుస్సా జనార్ధన్ ప్రచారం లో భాగంగా వరంగల్, హనుమకొండ జిల్లా ల మహిళల న్యాయవాదుల తో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మహిళ న్యాయవాదులు నిత్యం వృత్తి లో ఎదురయ్యే సదుపాయలు, వసతుల తదితర సమస్యల పరిష్కారం కోసం పలు హామీలు తెలిపారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మహిళ న్యాయవాదులను కోరారు. అనంతరం మహిళ న్యాయవాదులకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తూ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేసి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళ న్యాయవాదులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా

**రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి**

**కథలాపూర్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో చల్మెడ**



**కథలాపూర్, ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి గులాబీకి పట్టంకట్టి... వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తేల్చి చెప్పారని, రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో ఇదేవిధంగా ముందుకు వెళ్లి గులాబీ బలాన్ని చాటాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు అన్నారు. కథలాపూర్ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ముందుగా నూతనంగా గెలుపొందిన సర్పంచ్లకు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్వపరిపాలన అందించాలని, ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓటు వేసి గెలిపించిన వారికి ఎటువంటి సమస్య వచ్చిన ప్రజాప్రతినిధి ముందుండాలని సూచించారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో మరింత ముందుకు వెళ్లాలని, ఇప్పటి నుండే అందరూ కలిసికట్టుగా పనిచేస్తే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటి జిల్లా జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకోవాలని తెలిపారు. ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా రాబోయే ఎన్నికలకు మరింత శక్తివంతంగా తమ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల నాయకులు గడ్డం భూమా రెడ్డి, మామిడిపల్లి రవీందర్, దేవేందర్, వేముల గంగరాజం, సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంధ్ర కిరణ్ రావు, మాజీ ఎంపీటీసీ బాలు, గుండోజి స్వప్న, సాయి రెడ్డి, భూమ గంగారాం, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపిజే అబ్దుల్ కాలం ఆడిటోరియం ప్రారంభం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఏపీజే అబ్దుల్ కలాం ఆడిటోరియం ను జిల్లా ఇంటర్ విద్యాధికారి బి.నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో పాసై ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌస్ రెహ్మాన్, ఎన్ఎస్ఎస్ పిఒ గంగా ప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్, నటరాజన్, శ్రీనివాస్, ప్రశాంత్, వంశీ, రాజు, శిరీష, షేక్ ఫాతిమా, రెహమాన్, సాదిక్, ఫిరోజ్, సంజీవ్, సంధ్య, స్వరూప, వసుధ, నవీన, ఫాతిమా, రాజశేఖర్, బుక్తాల్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ పై అవగాహన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** రైతులకు యూరియాను సులభంగా పంపిణీ చేసేందుకు, సమయానికి అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి యూరియా బుకింగ్ పై జిల్లా



వ్యవసాయ అధికారి భాస్కర్ అవగాహన కల్పించారు. కోరుట్ల పట్టణంలో వెల్లిన గ్రామమైన ఎకిన్ పూర్ లో ఆయన మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా, రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడిందన్నారు. యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్పుక్కు లింక్ అయిన మొబైల్ నెంబర్కు ఓటీపీ వస్తుందని, ఆ ఓటీపీ ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడుతుందన్నారు. రైతులు తమకు అందుబాటులో ఉన్న సమీప అధీకృత ఎరువుల షాపు ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్లో ఉందని, బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ రమేష్, ఏవో నాగమణి, ఏఈఓ నరేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యూరియా ఆప్ వాడకంపై రైతు వేదికలో శిక్షణ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న యూరియా యాప్ వాడకంపై మేడిపల్లి రైతు వేదికలో ఎడ్యుకేటెడ్ యూత్ కి, ఐకెపి, అంగన్వాడి వర్కర్లకి, డీలర్లకి సహాయకులకు శుక్రవారం శిక్షణ



ఇచ్చారు. ప్లే స్టోర్లో ఈ యాప్ నుఎలా డౌన్లోడ్ చేసుకోవచ్చు అని, ఈ యాప్ ద్వారా ఇంటి నుండి రైతులు నేరుగా యూరియాను బుక్ చేసుకోవచ్చని ఎలాంటి ఆందోళన లేకుండా సకాలంలో సరిపడా యూరియన్ పొందవచ్చని ఎడిఏ టెక్నికల్ రాజుల నాయుడు తెలిపారు. యూరియా ఆప్ సులువుగా తయారు చేయబడి రైతులందరూ వాడుకునేలా వెసులుబాటు కల్పించబడిందని, రైతులకు అలవాటే వరకు ఎడ్యుకేటెడ్ యూత్ , చదువుకున్న రైతులు, అంగన్వాడి వర్కర్స్, ఐకెపి సంఘం వారు రైతులకు సహాయపడవచ్చు అని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఈఓ మంజుల, రాధ, పాక్స్ సీఈఓ బొందయ్య, గోపి, ఐకెపి వీఓ నాగరాజు, వల్లంపల్లి ఎప్పిఓ చైర్మన్ సీఈఓ, యువకులు, రైతులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ సబ్ స్టేషన్ వద్ద గల హనుమాన్ దేవాలయం ముందర నిర్వహించిన అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ అన్న దాన వితరణ లో సుమారు 1200 మందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. అన్నదానం యొక్క మహత్తును చాటేలా ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి ముందు స్థానిక శ్రీ హనుమాన్ దేవాలయంలో దేవాలయ అర్చకులు శ్రీ కృష్ణ పంతులు గారి వైదిక నిర్వహణలో రుద్రాభిషేకం, అన్నపూజ, గోపూజ మరియు అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. "ఎవరూ ఆకలితో ఉండకూడదు" అనే సేవా సంకల్పంతో అమావాస్య రోజు న పితృ దేవతల తృప్తి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం, సమాజంలో సేవాభావాన్ని మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ అన్నదానం అన్నింటిలోకెల్లా ఉత్తమ దానమని, ఈ సేవా కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా నిరంతరంగా ప్రతీ అమావాస్య రోజున పట్టణంలోని ఏదో ఒక ప్రదేశంలో కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, ఆలయ అర్చకులు, నిర్వాహకులకు సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్, కమిటీ సభ్యులు కంఠం సదాశివ, పల్లెర్ల మహేందర్, కట్కం రంజిత్, సాడిగె మహేష్, కేజీ కృష్ణ, శ్రీపతి రమేష్, మంచాల రాజలింగం స్వామి, స్వచ్ఛంద సేవకులు ఆడెపు నరేష్, అల్లాడి ప్రవీణ్, చౌదరి పూర్ణిమ, పద్మ, అడ్డాల ప్రభాకర్, సమ్మెట మల్లయ్య, వనపర్తి లింగయ్య, కొత్త గణేష్, పిడుగు గుణకర్ రెడ్డి, వనపర్తి ఆంజనేయులు, అల్లాడి మహేష్, నార్ల ప్రకాష్, తాటికొండ కృష్ణ ప్రహ్లాద్ , ఎలిమి బుచ్చన్నా, చెన్న నరహరి, తడక రాజు, వేముల సుజీత్, మిట్టపల్లి బుచ్చి రెడ్డి, చాడ శ్రీనివాస్, కూర గాయాల శేఖర్, పిన్నం శెట్టి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం కుంకు మార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు బీర్నంది నరసింహ చారి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేపట్టారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలువేరి విజయ్ కుమార్, చిట్యాల పద్మ, ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, మహిళలు పాల్గొన్నారు.

## హైస్కూల్ను సందర్శించిన నోడల్ అధికారి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల లో శుక్రవారం ప్యానెల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా జిల్లా టీం సందర్శించారు. ఉదయం 9 గంటలకు ప్రార్థన సమయానికి హాజరై స్కూల్ ముగిసేంతవరకు, పాఠశాలలో ప్రతి సబ్జెక్టును పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో మీటింగ్ ఏర్పాటు చేసి ప్రతి సబ్జెక్టులో ఉపాధ్యాయుల యొక్క కృషి అమోఘంగా ఉందని కొనియాడారు. పాఠశాల పరిశుభ్రతను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రధానోపాధ్యాయుల్ని అభినందించారు. పాఠశాల అభివృద్ధి కొరకై ప్యానల్ టీం కొన్ని సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ టీం నోడల్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, టీమ్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాలీద్ , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పీఎం శ్రీ జిల్లా పరిషత్ మాలికల పాఠశాలలో ఎక్స్పర్ట్ టాక్స్ లో భాగంగా జియో ఫిషిక్ సైంటిస్ట్ గుండేటి సహదేవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కర్ణాటక నదుల అనుసంధానం పై పనిచేస్తున్నానని, విద్యార్థులు నీటిని భూమిలోకి రీఛార్జ్ చేయు విధానం, భూ భౌతిక అంశాల జలధర, భూమిని సంరక్షిత చేయు విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం సైంటిస్టును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అభినందించిన పాఠశాల యాజమాన్యం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు గురువారం రోజున హైదరాబాద్ మాదాపూర్ లో ఉన్న టీ హబ్ ని, టీ వర్క్స్ ని సందర్శించారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు వివిధ ప్రాజెక్ట్స్ ను తీసుకువెళ్లగా ఈ ప్రాజెక్టులని హైదరాబాదులోని టీ హబ్ ఎక్స్పర్ట్స్ పరిశీలించి వాటిని మాడిఫికేషన్ స్టార్ట్ అప్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్టులను తయారుచేసిన విద్యార్థులు సిహెచ్ రితీష్ కుమార్ ,సిహెచ్. నంద దత్త , డి శ్రీ వర్ధన్ , ఎస్ ఆర్యనందన్ , వి వైష్ణవి ,బి.వెన్నెల,యు. కీర్తి , బి.శ్రీనిద్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులను, టీ హబ్, టీ వర్క్స్ ఇంచార్జ్ , కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు ఇంత చిన్న వయసులో ఇంత గొప్ప ప్రాజెక్టులు తయారు చేయడం చాలా గొప్ప విషయం అని ఈ సందర్భంగా కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులను ప్రశంసించారు. ఈ ప్రాజెక్టుల తయారీకి సహకరించిన కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ సైన్స్ టీచర్ కె. వెన్నల ను టీ హబ్ వారు అభినందించారు.స్టార్ట్ అప్ ప్రాజెక్టులకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ నరాల దేవేందర్ ప్రిన్సిపల్ దరక్షన్ వసూపియా అభినందించారు.

### సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 చట్టాన్ని

## పునరుద్ధరించాలని ధర్నా



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 ని పునరుద్ధరించాలని శుక్రవారం రోజున జిల్లా కార్మిక శాఖ కార్యాలయం ముందు మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి స్టేట్ లీడర్ పి.రాము హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 4 కొత్త కార్మిక చట్టాల వలన దేశం లో ఉన్న కార్మిక వర్గానికి,మెడికల్ !! సేల్స్ రిప్రెజెంటేటివ్స్ తీవ్ర అన్యాయం జరుగుతుందని,యూనియన్ ఏర్పాటు చేసుకొనే హక్కు ని, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కును కూడా కాలరాసేలా ఈ చట్టాలు ఉన్నాయని అలాగే మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కోసమే ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 కూడా రద్దు చేయడంతో దేశ వ్యాప్తంగా పని చేస్తున్న మెడికల్ రిప్రెజెంటేటివ్స్ కి ఫారం ఏ లో అప్పాయింట్మెంట్ లెటర్ రాకపోవడం,కనీస వేతన చట్టం,బోనస్ చట్టం,గ్రాట్యుటీ చట్టం, ఇలాంటి ఎన్నో చట్టాలు అమలు ప్రశ్నార్ధకంగా మారుతుందని తెలిపారు, కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 ని యాదవిధిగా అమలు పరిచేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని,అలాగే ఈ చట్టాలు తయారు చేసే సమయంలో యూనియన్ గా తామిచ్చిన సలహాలు,సూచనలు పొందుపరచాలని, ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టాలకు అనుగుణంగా రూల్స్ రూపొందిస్తే సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 చట్టం ఆధారంగా తాము గత ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు,సూచనలు పరిగణలోకి తీసుకొని వాటిని యధావిధిగా పొందు పరచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామికి జిల్లా కార్మిక శాఖ అధికారుల ద్వారా వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని,డిసెంబర్ 18న కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 చట్టాన్ని పునరుద్దరించాలని,మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ కి చట్ట భద్ధమైన పని విధానాలను రూపొందిచాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేలాది మందితో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో జగిత్యాల సబ్ యూనిట్ ప్రెసిడెంట్ కె. సునీల్ సెక్రెటరీ ఏ.అరవింద్ మిగతా నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ విధానంలో యూరియా బుకింగ్

మండలంలోని రైతులకు యూరియా

బుకింగ్ యాప్‌పై అవగాహన కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పూడూరు, నల్లగొండ, తిర్మలాపూర్ రైతు వేదికలలో ఫెర్టిలైజర్ మొబైల్ యాప్ (యూరియా బుకింగ్ యాప్) పై రైతులకు అవగాహన కల్పించారు. యూరియా సరఫరాలో పారదర్శకత, సమయపాలన కల్పించడంతో పాటు రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ నంబర్‌తో సులభంగా లాగిన్ అయి, జిల్లాలోని రిటైలర్ల వద్ద ఉన్న యూరియా ప్రస్తుత స్టాక్‌ను రియల్ టైమ్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. పట్టా భూ యజమానులు, ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులు, నాన్ పట్టా, ఎన్డిఎస్ రైతులు, కౌలుదారులు మాత్రమే యూరియా బుకింగ్‌కు అర్హులని స్పష్టం చేశారు. గుర్తింపు నిర్ధారణ కోసం పట్టాదారు పాస్ బుక్ తో లింక్ చేసిన మొబైల్ నంబర్‌కు ఓటిపి వస్తుందని దాని ద్వారా బుకింగ్ సురక్షితంగా పూర్తవుతుందని వివరించారు. రైతుల సాగు విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకొని బుక్ చేసుకునే యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుందని, అవసరాన్ని బట్టి బుకింగ్లు విడతలుగా కేటాయించబడతాయని చెప్పారు. బుకింగ్ పూర్తయిన వెంటనే ప్రత్యేకమైన బుకింగ్ ఐడి లభిస్తుందని, అదే ఆధారంగా రైతులు జిల్లాలోని ఏదైనా అధీకృత రిటైలర్ లేదా ప్యాక్స్ నుండి యూరియాను కొనుగోలు చేయవచ్చని తెలిపారు. బుకింగ్ కేవలం 24 గంటల పాటు మాత్రమే చెల్లుబాటు అవుతుందని, ఆ సమయంలో వినియోగించుకోకపోతే స్టాక్ తిరిగి సిస్టమ్‌లోకి విడుదల అవుతుందని రైతులకు స్పష్టంగా సూచించారు. యాప్‌ను సద్వినియోగం చేసుకుని యూరియా కొరత సమస్యను అధిగమించాలని అధికారులు రైతులను కోరారు.

## మర్తనపేట సర్పంచ్‌కు ఘన సన్మానం

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండలం మర్త నపేట సర్పంచ్ గ్యాదపాక దీపికను మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఐకేపీ ఏపీఎం సరస్వతి,సిబ్బంది గురువారం ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దీపిక దంపతులకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలి పారు. గ్రామాభివృద్ధి, మహిళా సాధికారత, సంక్షేమ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజల విశ్వాసంతో సాధించిన ఈ విజయం మరింత బాధ్యతను పెంచిందని స ర్పంచ్ దీపిక తెలిపారు. గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో అన్ని గ్రామాల సిఏలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటిన మహిళలు

అతి పెద్ద వయస్సు న్న సర్పంచ్ గా పోశవ్వ

అతి చిన్న వయస్సు న్న సర్పంచ్‌గా అఖిల

భారీ మెజారిటీ సాధించిన స్రవంతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :







మూడవ విడత జరిగిన పంచాయతీ ఎన్నికలలో గొల్లపల్లి మండలం లో మహిళల కు వయసు తో తేడా చూడకుండా ఓటర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి బ్రహ్మరథం పట్టి గెలిపించారు. మండలంలో 27 గ్రామపంచాయతీల లో గెలుపొందిన సర్పంచ్ లలో వెనుగుమట్ల సర్పంచ్ నక్క స్రవంతి 694 ఓట్లు మెజారిటీ సాధించి రికార్డు సాధించారు.ఆత్మకూరు గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన రాజం పోచవ్వ 72 ఏళ్లు కాగా అతిపిన్న వయస్సు రాలిగ రంగదాముని పల్లి సర్పంచ్ జెల్ల అ ఖిల సర్పంచ్ గా ఎన్నికై రికార్డు సాధించారు. ఆత్మకూరులో సమీక ప్రత్యర్థి అత్తెన వజ్రవ్వకు 262 ఓట్లు రాగా పోషవ్వకు 442 ఓట్లు లభించాయి సమీప అభ్యర్థి పై 180 ఓట్ల ఆధిక్యం సాధించి సర్పంచ్ గాగెలుపొంది మండలంలోనే అతిపెద్ద వయసు న్న సర్పంచ్ గా రికార్డు సాధించారు. రంగధాముని పల్లిలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెల్ల అఖిల తన సమీప ప్రత్యర్థి జైశెట్టి పద్మపై 155 ఓట్ల ఆదిత్యంతో గెలుపొంది అతి చిన్న వయసున్న సర్పంచిగా రికార్డ్ సాధించారు. వెనుగుమట్ల గ్రామం ఎస్సీ మహిళకు రిజర్వ్ కాగా నక్క స్రవంతి జంగిలి లక్ష్మిలు తలపడ్డారు 2404 ఓట్లకు గాను 1902 ఓట్లు పోలయ్యాయి లక్ష్మికి 577 ఓటర్లు మద్దతు తెలుపగా సర్పంచ్ గా ఎన్నికైన స్రవంతికి 1271 ఓట్లు సాధించి 694 ఓట్ల ఆధిక్యతతో మండలంలో నే అత్యధిక మెజార్టీ సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.రాఘవపట్నం లొ కాసారపు భవాని తన సమీప ప్రత్యర్థి పై 588 ఓట్లు సాధించి రెండవ స్థానం లో నిలువగా, గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ తన సమీప ప్రత్యర్థి పై 583 ఓట్ల మెజార్టీ సాధించి మూడవ స్థానంలో నిలిచారు.కాగా మల్లన్న పేటలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన మాజీ ఎంపీపి భీమ సుజాత తన ప్రత్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు.బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ,మాజీ జెడ్పీటీసీ గోస్కుల జలందర్ మండలం లోని ఇస్రాజిపల్లిలో సర్పంచ్ గా గెలుపొంది తన సత్తా చాటారు.

యూరియా యాప్ పైన

## రైతులకు అవగాహన

ప్రభాతవార్త కోనరావుపేట:

కొనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు యూరియా కొనుగోలు యాప్ పైన మండల వ్యవసాయ అధికారి కాశ



సందీప్ కుమార్ శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా రైతులు దుకాణాల వద్ద నిరీక్షంచాల్సిన అవసరం లేకుండాపారదర్శకంగా ఎరువుల పంపిణీ జరుగులానే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ ను తీసుకువచ్చిందన్నారు. యాప్ ద్వారా రైతు ఎక్కడి నుండి అయిన డిలర్ వద్దయూరియాను బుక్ చేసు వచ్చాన్నారు. రైతు యాప్లో సాగు చేసిన వివరాలు నమోదు చేస్తే అవసరమైన యూరియా కోటా యాప్లో కనిపిస్తుందన్నారు. ఇతరవివరాలకు కోరకు వ్యవసాయ విస్తరణ అధికాలనుసంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రమేష్ జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## రక్తదానంలో అర్థ శతకం చేసిన గుమ్మడి ప్రదీప్

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన గుమ్మడి ప్రదీప్ 50 ఓసారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు వివరాల్లోకి వెళితే భూపాలపల్లి జిల్లా వంద పడకల ప్రధాన ఆస్పత్రిలో ఓ గర్భిణీ స్త్రీకి అత్యవసరంగా రక్తం అవసరం ఏర్పడింది విషయం తెలుసుకున్న ప్రదీప్ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశాడు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడమే కాకుండా రక్తదానం చేయడంలో అర్థ శతకం దాటినందుకు జిల్లాలోని పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ప్రదీప్ ను అభినందించారు.

## చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడ్డ మత్స్యకారుడు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన దుబ్బాక నడిపి నరసయ్య ( 55) మత్స్యకారుడు చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడ్డ సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది, మల్యాల మండలం నూక పల్లి వరద కాలువ వ ద్దగురువారం వల పట్టుకొని చేపల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలువలో జారిపడగా వలలో చిక్కుకొని మృతి చెందాడు, కాగా, ఇంటి నుండి వెళ్లిన నరసయ్య ఆచూకీ కోసం అతని కుటుంబ సభ్యులు గాలించగా వరద కాలువ వద్ద మృతదేహాన్ని శుక్రవారం గుర్తించగా, మృతుని కుమారుడు నరేష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు

## బాల్యవివాహాలను నిర్మూలించాలి

సి డి పి ఓ నర్సింగరాణి



**చొప్పదండి ప్రభాతవార్త,** బాల్య వివాహాలను నిర్మూలించాలని గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగారాణి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోఐ.సి.డి.ఎస్. ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజ్ నిరోధ కథకు వంద రోజుల కార్యక్రమం క్రింద విద్యార్థులతో సమావేశం నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు.బాలిక వివాహ వ్యవస్థను నిర్మూలించాలని గ్రామంలో ఎక్కడైనా ఇలాంటివి జరిగినట్లయితే 1098కు లేదా స్థానిక అంగన్వాడీ వర్కర్లకు లేదా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షితులు మాట్లాడుతూ కలెక్టర్ చేపడుతున్నటువంటి స్నేహిత బాలిక వివాహ నిర్మూలన కు సంబంధించిన కార్యక్రమాలు విజయవంతం చేయాలని తద్వారా సమాజం బాగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. మండల సూపర్వైజర్ సంతోషిని ఐ.సి.పి.ఎస్ డిస్టిక్ కౌన్సిలర్ కవిత దేవి,స్నేహిత చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమములోబాలిక వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు.

## మల్యాల 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

మల్యాల , ప్రభాతవార్త

మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 108 అంబులెన్స్ ను శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్,జిల్లా మేనేజర్ ఆశోద ఐలయ్య తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు, ఈ సందర్భంగా అంబులెన్స్ లో ఉన్న వెంటిలేటర్,మల్టీఛానల్ మానిటర్, తో పాటు ఇతర వైద్య పరికరాల పనితీరు,ఆక్సిజన్,అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే మందులను,పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.అత్యవసర పరిస్థితుల్లో అన్ని వేళల అందుబాటులో ఉండి మరింత మెరుగైన సేవలు అందించాలని సిబ్బంది కి సూచించారు.మండల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ ను సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో మల్యాల 108 సిబ్బంది ఈఎంటి జ్యోతి, పైలట్ ఆంజనేయులు ఉన్నారు.



## ఘనంగా అయ్యప్ప ఆరట్టు మహోత్సవం

అధిక సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు..

స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన మధురానగర్

**గంగాధర, ప్రభాత వార్త:** మండలం కేంద్రం లోని మధురానగర్ ఆనందగిరి



సుందరశాస్త అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవాన్ని అయ్యప్ప స్వాములు వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, శ్రీరామ్ మధుకర్ శ్వేత ఆధ్వర్యంలో గురుస్వామి కల్వకోట శ్రీనివాస్రా వు, ఆలయ అర్చకులు వివేక్ శుక్ల, నరేంద్ర స్వామి హరిహర పుత్రునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం గణపతి పూజ, అయ్యప్ప స్వామి కి ఫలా పంచా మృతాభిషేకాలు వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం నుండి మధురానగర్ చౌరస్తా నలు మూలలు కన్నుల పండువగా శోభాయాత్ర నిర్వహించారు. మండలం లోని స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేస్తూ స్వామి వారిని ఊరేగించారు. స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మధురానగర్ గ్రామం మారు మోగింది. భక్తులు మంగళ హారతులతో స్వామివారికి ఘన స్వాగతం పలికి దర్శించుకున్నారు. దేవాలయంలో ఆలయం ముందున్న ఆలయ ప్రాంగణంలో మణికంఠునికి చక్రస్నానం, అభిషేకాలు నిర్వహించారు."స్వామియే శరణమయ్యప్ప" అంటు భక్తుల శరణుఘోషలతో ఆలయ పరిసరాలు ప్రతిధ్వనించాయి. భక్తులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం...

సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ



**గోవిందరావుపేట, ప్రభాతవార్త.** గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ ఆరోపించారు. శుక్రవారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పసర చౌరస్తాలో ఉపాధి హామీ పేరు మార్చి నిర్వీర్యం చేయడానికి నిరసిస్తూ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధుల కేటాయింపు కుదించిందని అన్నారు. దేశంలో వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం కోట్లాదిమంది వ్యవసాయ కూలీల ప్రయోజనాల కోసం ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిందని తెలిపారు. సంవత్సరానికి .. 100 రోజులు పని దినాలు లభిస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో ఈ పథకం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని తెలిపారు .ఈ పథకాన్ని బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో 86 వేల కోట్ల నుండి 60 వేల కోట్లకు కుదించిందని తెలిపారు. అదేవిధంగా కార్పొరేట్ అనుకూల విధానాల అవలంబిస్తూ గ్రామీణ పేదలను విస్మరిస్తుందని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి దాని జవసత్వాలు లేకుండా చేయడం సబబు కాదని అన్నారు. ఈ విషయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్లా చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, మండల కమిటీ సభ్యులు అంబాల మురళి,గుండు రామస్వామి, కడారి నాగరాజు ,కొట్టే కృష్ణారావు, క్యాతం సూర్యనారాయణ, కన్నోజు సదానందం,గుండు లెనిన్, కందుల రాజేశ్వరి,మంచాల కవిత, పిట్టల అరుణ్,సిరిపల్లి జీవన్, డాక్టర్ ఐలయ్య ,మడకం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు భద్రతను పెంచండి

కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి బాపూజీ



**ప్రభాతవార్త, మెట్ పల్లి టౌన్ :** తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత కుభద్రత పెంచాలని, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి బాపూజీ ప్రభుత్వాన్ని కోరారు. మెట్ పల్లి పట్టణంలోని శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన శాఖల్లో పని చేసిన ప్రభుత్వ అధికారులు లక్షలాది కోట్ల అవినీతి భూకబ్జాలను బయటపెడుతున్న ఎమ్మెల్సీ కవితకు బిఆర్ఎస్, బిజెపి, పార్టీల నుండి ప్రాణ హానీ తలపెట్టే అవకాశం ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎమ్మెల్సీ కవితకు, వెంటనే కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని బాపూజీ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన చేసిన లక్షలాది కోట్ల, అవినీతిని భూకబ్జాలను బయటపెడుతున్నందుకు కవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ కవిత చేస్తున్న ఆరోపణలను పరిగణలోనికి తీసుకొని గత ప్రభుత్వ పాలకులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు వచ్చే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించనుందని సీఎం రేవంత్ రెడ్డి, ప్రజా పాలనను రాష్ట్ర ప్రజలు హర్శిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ కవిత కు వెంటనే భద్రత కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు .

## మెట్లచిట్టాపూర్ సర్పంచ్‌కు రజక సంఘం ఆధ్వర్యంలో సన్మానం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని మెట్ల చిట్టాపూర్ సర్పంచ్ గా ఇటీవల ఎన్నికయిన సుంకెట అరుణ గంగాధర్ ను ఆత్మనగర్ రజక యువజన కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో సంఘ కమిటీ సభ్యులు కల్లూరి సాగర్, బింగిసారపు రాజేంధర్, కల్లూరి దినేష్, కల్లూరి గణేష్, దొనాకంటి సాగర్,నాయకులు వేములవాడ గంగరాజాం,కల్లూరి శంకర్,వేములవాడ నర్సయ్య, కల్లూరి లస్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షులుగా లంక రవి



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ఆరవ వార్డు సభ్యులు లంక రవి మండల వార్డు సభ్యుల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు ఈ మేరకు వార్డు సభ్యులందరూ సమావేశమై లంక రవి నీఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు తన ఎన్నికల సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు

# సిరిసిల్ల వార్త

# సమయం వచ్చినప్పుడు ఆధారాలు బయటపెడతాం

## మాజీ సర్పంచ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేత

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



ప్రజా తీర్పుతో ఓడిపోయిన తంగళ్ళపల్లి మాజీ సర్పంచ్ తనపై వ్యక్తిగతంగా చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకారపు మహేష్ అన్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తంగళ్ళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆరు లక్షలు చందా రాస్తే శిలాఫలకాన్ని ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. సర్పంచ్ గా వచ్చింది సేవ చేయడానికి అని చెప్పుకునే అతను కరోనా సమయంలో మానవతా దృక్పథంతో మేము సేవ చేస్తే విమర్శలు చేసింది నిజం కాదా అన్నారు. వేసవికాలంలో నీటి ఎద్దడి దృష్ట్యా ఇందిరానగర్ కాలనీవాసులు సర్పంచ్ హోదాలో ఉన్న మిమ్మల్ని అడిగితే నాకుమీరు ఓట్లు వేశారంటే అంటూ మహిళలను కించపరిచింది మర్చిపోయారా అని పేర్కొన్నారు. రామాలయం గుడి నిర్మాణానికి సహకరించింది, మార్కండేయ ఆలయానికి గేట్లు పెట్టిన దాతలు మా తండ్రులు, తాతలేనని చెప్పారు. ఈ విషయం గ్రామ పెద్దలందరికీ తెలుసునన్నారు.ప్రతి ఏడు దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నామని దీన్ని కూడా రాజకీయంగా వాడుకోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి సహకరిస్తారని మొసలి కన్నీరు కారుస్తున్న ఆయన గత పాల పాలకవర్గ వార్డు సభ్యులను నీతాతి నిచంగా మాట్లాడిన ఆధారాలు తన దగ్గర ఉన్నాయన్నారు. అవసరమైనప్పుడు అన్ని బయటపెడతానని అన్నారు. రాజకీయంగా నా ఎదుగుదల చూసి ఓర్వలేక చేసిన అసత్య ఆరోపనలను ప్రజాక్షేత్రంలో నిరూపించాలని సవాల్ విసిరారు. దోపిడీ పాలనను అంతమొందించి ప్రజాపాలనవైపు గ్రామ ప్రజలు మొగ్గు చూపారని అన్నారు. ఓటమిని జీర్ణించుకోలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండపడ్డారు. రావణ పీడ వదిలిందని ఇక లక్ష్మీరాజ్యమే తంగళ్ళపల్లి ప్రజలు మునుముందు చూస్తారని జోష్యం చెప్పారు. మరొక్క మారు పసలేని విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చుక్క శేఖర్, ఎగుర్ల ప్రశాంత్, అభి, సాయి కృష్ణ,పయ్యావుల శ్రీనివాస్ అభినయ్,మనీ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ప్రమాద బీమా అందజేత

ఇద్దరికి రూ. ఐదు లక్షల చొప్పున ధృవీకరణ పత్రాలు

పంపిణీ చేసిన ఇంచార్జి కలెక్టర్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా పత్రాలను పలువురికి ధృవీకరణ పత్రాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అందజేశారు. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కూన తిరుపతి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో అతడి భార్య లావణ్యకు, గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామానికి చెందిన కుంట రమేష్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అతడి తల్లి కుంట మల్లవ్వ బ్యాంక్ ఖాతాల్లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా రూ. 5 లక్షల చొప్పున ఇద్దరికి జమ చేశారు . ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా పలువురికి ధృవీకరణ పత్రాలను ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, చింతకింది పోచయ్య, కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్‌పై రైతులకు అవగాహన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో శుక్రవారం యూరియా బుకింగ్ ఆప్ పై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్ యొక్క విధివిధానాలు మరియు యాప్ ద్వారా యూరియాను ఎలా బుక్ చేసుకోవాలనే విధానం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్‌రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బుకింగ్ మొబైల్ యాప్‌పై రైతులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బుకింగ్ మొబైల్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేసే విధానంపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించినట్లు గంభీరావుపేట మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ తెలిపారు. యాప్ ద్వారా సమీప డీలర్ల వద్ద జిల్లా స్థాయిలో ఎన్ని యూరియా బస్తాలు ఉన్నాయో రైతులు చూసుకునే సౌలభ్యం కలుగుతుందన్నారు. యాప్ లో రైతుల తమ పంట వివరాలు సాగు విస్తీర్ణం నమోదు చేసిన వెంటనే యూరియా పరిమాణం స్వయంచాలకంగా లెక్కింపబడుతుందని వివరించారు. బుకింగ్ పూర్తయిన వెంటనే బుకింగ్ ఐడి లభిస్తుందని, ఆ ఐడి చూపించి యూరియాను పొందవచ్చని సూచించారు. ముందస్తు బుకింగ్స్ సౌకర్యంతో పాటు అనుకూలమైన డీలర్ ను ఎంపిక చేసుకోవచ్చని పేర్కొన్నారు. మండల పరిధిలోని నర్మాల, దమ్మన్నపేట, మల్లారెడ్డిపేట, సముద్ర లింగాపురం గ్రామాల్లోని రైతు వేదికల్లో సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో ఏవోలు సాయి, ప్రవీణ్, ముకుంద్, సందీప్, అజయ్ లతోపాటు డీలర్లు రైతులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ బీజేపీ సర్పంచులకు సన్మానం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల గ్రామపం చాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన 32 మంది సర్పంచులు , 30 మంది ఉప సర్పంచులు , 200 మంది వార్డు సభ్యులను సన్మానం చేశారు . సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథి బిజెపి సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జ్ గంగిడి మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ , మెరుగు హనుమంత్ గౌడ్ , సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ , కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతి రెడ్డి,సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, బండ మల్లేశం,బర్కం లక్ష్మి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు , జిల్లా కార్యదర్శి కర్ని హరీష,జిల్లా మహిళా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, వివిధ మండలాల అధ్యక్షులు బిజెపి సేన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సాగునీటి విడుదలకు రైతుల నిరసన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మధ్య మానేరు కుడి కాలువ ద్వారా సాగు నీటిని విడుదల చేయాలని శుక్రవారం రైతులు నిరసన తెలిపారు. మండలములోని వంతడుపుల, రంగంపేట గ్రామ రైతులు సాగునీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాలువలో నీరు లేక వరి నార్లు ముదిరిపోయే అవకాశం ఉందన్నారు.అధికారులు వెంటనే స్పందించి కుడికాలువ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పినికాశి అనిల్,పిల్లి గోపాల్, నాయిని శ్రీనివాస్,బోయిని నాగరాజు,పండుగ స్వామి,పినికాశి చంద్రయ్య, పాల్గొన్నారు.

## గ్రూప్ 3కి ఎంపికైన వల్లంపట్ల యువకుడు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎర్రం రఘు గ్రూప్ 3కి ఎంపికయ్యారు.పేద కుటుం బానికి చెందిన రఘు చిన్నప్పటి నుండి చదువుపై మక్కువ ఎక్కువ.కష్టపడి చదివి ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే ఉద్దేశముతో ప్రతి పోటీ పరీక్షకు సిద్ధమైన రఘు గ్రూప్ 3 సాధించి అకౌంటెంట్ ఉద్యోగం పొందారు. ప్రభుత్వం ఉద్యోగం సాధించిన రఘును నూతనంగా ఎంపికైన గ్రామ సర్పంచు నేరెళ్ల విజయ్ గౌడ్ తో పాటు గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా పాటి రాజం వర్ధంతి

గంభీరావుపేట,ప్రభాతవార్త:



ఉమ్మడి రాష్ట్ర స్వర్గీయ ఉన్నత విద్యాశాఖ మంత్రి పాటి రాజం 32వ వర్ధంతి శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. దోసల గూడెం కాలనీలోని రాజం విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ కో కన్వీనర్ మల్యాల రాజ్‌వీర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు గొల్ల సుశాంతిక రెడ్డి మల్ల రాజేనర్స్, అక్కపల్లి పద్మ, మాజీ జడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య లతోపాటు పాటి రాజం కుటుంబ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలుపుకున్న సర్పంచ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలములోని వెల్జీ పూర్ లో గత కొన్ని సంవత్సరలుగా మంచి నీటి కొరతతో బాద పడుతున్న1,2,8,10 వ వార్డు ప్రజల సమస్యను నూతన సర్పంచ్ నాయిని నవీన్ నేరవేర్చాడు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బోరుకు కొత్త మోటారు బిగించి మంచి నీటి సమస్యను తక్షణమే పాలక వర్గ సహకారముతో పరిష్కరించారు.



# అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతం

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, అన్ని స్థాయిల అధికారులను మరియు సిబ్బందిని అభినందించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు అందరు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిబంధనల కచ్చితమైన అమలు ఎన్నికల విజయానికి దోహదపడ్డాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, విజయవంతంగా నిర్వహించినందుకు గాను జిల్లా అధికారులు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు-2025 మూడు దశల్లో ఎటువంటి



అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తైన సందర్భంగా, కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఎన్నికలు విజయవంతం అయిన సందర్బంగా ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులు మరియు ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కు పుష్ప గుచ్ఛం అందుంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, జెడ్ పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపివో రఘువరన్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, శిక్షణ అదనపు కలెక్టర్ కన్నం హరిణి, జిల్లా అధికారులు మదన్ మోహన్, రేవంత్, కలెక్టరేట్ ఏవో హకీం, కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# రుణాలే మహిళల ఆర్థిక బలం

### నూరు శాతం చెల్లింపులు అభినందనీయం

### యూనియన్ బ్యాంక్ ఏజిఎం శ్రీలత

కొడిమ్యాల, ప్రభాతవార్త:



మహిళా సంఘాలకు బ్యాంకులు అందిస్తున్న రుణాలు ఆర్థిక సాధికారతకు బలమైన ఆయుధమని యూనియన్ బ్యాంక్ ఏజిఎం శ్రీలత పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మహిళా సంఘాల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని మహిళా సంఘాల సభ్యులు రుణాలు తీసుకుని నూరు శాతం చెల్లింపులు చేయడం అభినందనీయమని, ఇది ఇతర మండలాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రుణాలను వినియోగించుకుని తమకు అనుగుణంగా వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా స్వయం ఉపాధితో పాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు ఎదగాలని సూచించారు. డిసెంబర్ త్రైమాసిక లక్ష్యాలు, సాధించిన పురోగతిపై సమీక్ష నిర్వహించి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్య సాధనకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ సంజీవ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ గజానన్, ఎపిఎం మల్లేశం, సిసిలు వీర కుమార్, కమల కుమారి, స్వరూప, ఎఫ్ఎల్సీ మధుసూదన్, యూనియన్ గోల్డ్ అప్రైజర్ స్వామి, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# తుంగూరు సర్పంచ్‌ని సన్మానించిన మంత్రి

### గ్రామ అభివృద్ధికి నిధుల విడుదల కోసం మంత్రికి విన్నపం

### తుంగూరు గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు

బీర్ పూర్ ప్రభాతవార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో మేజర్ గ్రామపంచాయతీ తుంగూరు గ్రామంలో హోరా హోరిగా సాగిన గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల పోరులో రాజగోపాల్ రావు ఘన విజయం సాధించినారు. సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేయడం కంటే ముందుగానే గ్రామ అభివృద్ధి ధ్యేయంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని విన్నపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి రాజగోపాల్ రావ్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



సందర్భంగా రాజగోపాల్ రావు మాట్లాడుతూ తుంగూరు గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని గ్రామ అభివృద్ధికి నిధుల విడుదల కోసం విన్నపించుకున్నట్టు తెలిపారు. ప్రమాణ స్వీకారం కావడానికి ముందుగానే గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఉన్నతాధికారులను కలుస్తూ నిధుల విడుదల కోసం నిర్విరమంగా కృషి చేస్తున్న సర్పంచ్ రాజగోపాల్ రావు చేస్తున్న కృషిని గ్రామస్తులు అభినందిస్తూ కొనియాడారు.

# వాకర్స్ మిత్రులకు అభినందనల వెల్లువ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.

ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్, వేముల శ్రవణ్ కుమార్ లకు అభినందనలు వెల్లువెత్తాయి. జగిత్యాల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ గా ఉన్న డాక్టర్ ఆకుల శ్రీనివాస్ జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా మరియు వేముల శ్రవణ్ కుమార్ తెలంగాణ పే అండ్ అకౌంట్ ఆఫీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులుగా నియమితులు అయ్యారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వాకర్స్ మిత్రులందరూ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా శుక్రవారం ఎస్ కే ఎన్ ఆర్ కళాశాల ప్రాంగణంలో జగిత్యాల జిల్లా ఫస్ట్ అడిషనల్ శేషన్ జడ్జి సోగాల నారాయణ చేతుల మీదుగా పూల బొకే చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు గుండ సురేష్, ఉపాధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, గౌరవా ధ్యక్షులు ఎర్ర నర్సయ్య, ములాసపు రాజన్న, అత్తినేని శంకర్, పాత్రికే యులు పురుషోత్తం రెడ్డి కుసుంబ శ్రీనివాస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్.యు.పి.పి.టి.ఎస్ జిల్లా కమిటీ ఏర్పాటున

### జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా వేల్పుల స్వామి యాదవ్, ఎనగందుల రాజేంద్రప్రసాద్, అల్లకట్టు సత్యనారాయణ

రాయికల్ ప్రభాతవార్త:



రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం (ఆర్.యు.పి.పి.టి.ఎస్) ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శానమోని నర్సిములు, రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి సత్తిరాజు శశికుమార్ యాదవ్ లు తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా అల్లకట్టు సత్యనారాయణ, ఉన్నత పాఠశాల డబ్బా ఇబ్రాహీం పట్నంను, జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల స్వామి యాదవ్, రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ హిందీని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల రాజేంద్రప్రసాద్ ఉన్నత బాలుర పాఠశాల మెంట్ పల్లి లను నియమించినట్లు పేర్కొన్నారు. భాషా పండితులు, స్కూల్ అసిస్టెంట్ (భాషలు) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, భాషల అభివృద్ధే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల వరకు పూర్తి బాధ్యతలతో సంఘ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినట్లు, జగిత్యాల జిల్లా శాఖను బలోపేతం చేయడానికి అన్ని భాషల ఉపాధ్యాయులను సంఘ సభ్యులుగా చేర్చుకొని ఆరు నెలలలో సంఘాన్ని విస్తరించాలని సర్వసభ్య సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# జగిత్యాల వార్త

# పెన్షనర్లకు ప్రభుత్వ హామీలను నెరవేర్చాలి

### టీ.పీ.సి.ఏ.రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు .శుక్రవారం టీ.పి.సి.ఏ.ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా అసోసియేషన్ కార్యాలయంలో పెన్షన్ నిబంధనలు ప్రయోజనాలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం 2024 ఏప్రిల్ 1 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి ఇంకా అందని ప్రయోజనాలు,పెండింగ్ బకాయిలపై చర్చించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వెంటనే పెండింగ్ బకాయిలు క్లియర్ చేయాలని,పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని,మెరుగైన ఫీట్మెంట్ తో పీ ఆర్.సీ.మంజూరు చేయాలన్నారు. వృద్ధాప్యంలో పెన్షనర్లు పోరుబాట పట్టకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి. హన్మంత రెడ్డి,రిటైర్డ్ జిల్లా అటవీ శాఖాధికారి పి.అశోక్ రావు,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులు వేల్మల ప్రకాష్ రావు, కె.సత్యనారాయణ,ఎమ్.డి.యాకుబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు అరిగెల విజయలక్ష్మి, బొబ్బాటి కరుణ,దిండిగాల విఠల్,జిల్లా,డివిజన్,వివిధ మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల్ మండలం రూరల్ పొలాస గ్రామంలోని పలు కూరగాయ క్షేత్రాలను శుక్రవారం రోజున ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ పరిశీలించారు.10 ఎకరాలలో వివిధ రకాల కూరగాయలు సాగు చేస్తున్న మహిళా రైతు పాలేపు వసంత క్షేత్రాన్ని సందర్శించి.ఆధునిక డ్రిప్, ముల్చింగ్ పద్ధతులతో పాటు డ్రిప్ ద్వారా ఎరువులను కూడా అందిస్తున్నందుకు అభినందించారు.10 ఎకరాలలో టమాటో, బీర,కాకర,సొర,దోస వంటి కూరగాయలతో సంవత్సరానికి ఖర్చులు పోగా 25 లక్షల ఆదాయాన్ని పొందుతూన్నట్లు రైతు తెలిపారు.ఈ సమయంలో కూరగాయ తోటలను ఆశించే వివిధ రకాల చీడ పీడల గురించి వాటి నివారణకు చేపట్టే చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. రైతులు సాంప్రదాయ వరి పంటనే కాకుండా అధిక ఆదాయాన్నిచే వివిధ రకాల కూరగాయలు సాగుచేయాలనీ,ఆధునిక సాంకేతిక పద్ధతులైన ముల్చింగ్, డ్రిప్ పద్ధతులతో కూరగాయలు సాగు చేస్తే నాణ్యమైన అధిక దిగుబడి సాధించవచ్చని, ఉద్యాన శాఖ ద్వారా కూరగాయల సాగును ప్రోత్సాహించడానికి కూరగాయలు వేసే ఎస్సీ, ఎస్టి రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందు ఖర్చుల నిమిత్తం ఎకరానికి 9600 రూపాయల సబ్సిడీ అందించడం జరుగుతుందని,ఆసక్తి గల రైతులు సంబంధిత ఉద్యాన అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్,నియోజకవర్గ ఉద్యాన అధికారి కె.స్వాతి,ఉద్యాన విస్తరణ అధికారి అనిల్,రైతులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 36 వ వార్డుకు చెందిన సిద్దు గౌడ్ శ్రీధర్ గౌడ్ నానమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.వెంట నాయకులు బొడ్ల జగదీష్ నాగుల శ్రీనివాస్ గట్ల శ్రీనివాస్ బొంగొని పవన్ గౌడ్ శరత్ రావు నాయకులు తదితరులు ఉన్నారు.



## హుజురాబాద్ లో పివి విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: సంస్కరణల ఆద్యుడు, భారత మాజీ ప్రధాని, స్వర్గీయ పివి నరసింహారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమ పోస్టర్ ను శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్ లో పివి సేవా సమితి అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈనెల 21



తేది ఆదివారం పివి విగ్రహాన్ని ఆయన కుమారుడు పివి ప్రభాకర్ రావు ఆవిష్కరించనున్నారని పివి సేవా సమితి అధ్యక్షుడు తూముల వెంకటరెడ్డి, అలయన్స్ క్లబ్ అధ్యక్షులు బత్తుల మనోజ్ కుమార్ లు అన్నారు. విగ్రహ ఆవిష్కరణ కోసం అనేక మంది దాతలు ఆర్థిక సహాయం అందించారని, వారికి విగ్రహావిష్కరణ అనంతరం హుజురాబాద్ క్లబ్ లో జరిగే సమావేశంలో సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి, చందుపట్ల జనార్ధన్, తూముల మాధవ రావు, సీడ్స్ సంపత్ రావు, సందేల వెంకన్న, పసుల స్వామి, మాజీ సర్పంచ్ పి. సుధాకర్, చిలకమారి శ్రీనివాస్, బండారి సదానందం, కే. సుభాష్, వెంగళ రావు పాల్గొన్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బండ శ్రీనివాస్ సవాల్

### -- 21న జరిగే బిఆర్ఎస్ సమావేశానికి హాజరుకండి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది కాంగ్రెస్ లోకి చేరిన పది మంది ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో చేరలేదని అన్నప్పుడు ఈనెల 21న జరిగే బిఆర్ఎస్ సమావేశానికి హాజరుకావాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ సవాల్ విసిరారు. శుక్రవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ గెలిపించిన ప్రజలను మోసం చేస్తూ పార్టీ మారి ఇప్పుడు చర్యలు తీసుకునే సమయానికి తాము పార్టీలు మారలేదంటూ దొంగ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. నిజంగా పార్టీ మారితే దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గెలవాలని ఆయన సవాల్ విసిరారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని రకాల పదవులు పొంది కష్టకాలంలో పార్టీని వదిలి పోవడం సిగ్గుచేటు అన్నారు.



ఇప్పటికైనా పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని చెప్పడంలో నిజాయితీ ఉంటే తప్పక బిఆర్ఎస్ సమావేశానికి హాజరుకావాలని అన్నారు. ఒకవేళ హాజరు కాకపోతే వారు పార్టీ మారిన ప్రజా ప్రతినిధులుగా మిగిలిపోతారని అన్నారు. పార్టీ మారిన ప్రజాప్రతినిధులు ప్రజల ముందు దోషులుగా నిలబడతారని, భవిష్యత్తులో వారికి తగిన గుణపాఠం కూడా ప్రజలు చెబుతారని అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: ఈనెల 20వ తేది శనివారం హుజురాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని హుజురాబాద్ ట్రాన్స్ కో టౌన్ ఏఈ ఎం. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి 4.30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా హుజురాబాద్ పట్టణం మొత్తం ఉండదని ఆయన అన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణాన్ని సన్మానించిన కేంద్ర మంత్రులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: జీఎస్టీ సంస్కరణల పై గ్రంథాన్ని రచించిన బిసి కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావును శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపి డాక్టర్ లక్ష్మణ్ లు సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో, సామాజిక న్యాయ దృష్టి



కోణంతో డాక్టర్ కృష్ణమోహన్ రావు గ్రంథాన్ని రచించగా ఇటీవల న్యూఢిల్లీలో గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు మాట్లాడుతూ... జీఎస్టీ సంస్కరణలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనిక దృష్టికి నిదర్శనం అని అన్నారు. అభివృద్ధి, సామాజిక న్యాయ దృష్టితో డా. వకుళాభరణం రచించిన ఈ గ్రంథం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ గ్రంథం అనేక కోణాల్లో జీఎస్టీ సంస్కరణల ఆకాంక్షను నిబద్ధతతో చర్చించిందని వారన్నారు. ఈ సంస్కరణలు కేవలం పన్ను తగ్గింపులకే పరిమితం కాకుండా, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలలో ఎంతగా ఉపయుక్తమో డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు లోతైన అధ్యయనంతో స్పష్టంగా విశ్లేషించి రచించారని అన్నారు. ఇలాంటి రచనలు మరింతగా రావాల్సిన అవసరం ఎంతో ఉందని వారు అన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మోహన్ రావును కేంద్ర మంత్రులు ఘనంగా సన్మానించారు.

## రాబోవు ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### -- బిసి జేఏసి డిమాండ్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి మున్సిపల్ ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం కల్పించాలని హుజురాబాద్ బిసి జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు హుజురాబాద్ లో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటులో బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకొని 9వ షెడ్యూల్ లో పొందుపరచి బిసి బిల్లును అమలు చేసిన తర్వాతనే ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. బిసిలు తమ జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో, చట్టసభలలో రిజర్వేషన్లు పొందవలసిన అవసరాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు బిసి జేఏసి ఆధ్వర్యంలో తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ బిసి జేఏసి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందెల వెంకన్న, నాయకులు ఆలేటి రవీందర్, సబ్బని రాజేందర్, చిలుకమారి శ్రీనివాస్, ఆకుల సదానందం, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఇప్పకాయల సాగర్, దాసరి మల్లేశం, పరాంకుశం సనత్ కుమార్, మామునూరి ప్రవీణ్, కొండపర్తి సాయి, ఏ. సదానందం, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## మృతుడి కుటుంబానికి రూ. 5 వేలు అందజేత..

మానకొండూర్, ప్రభాతవార్త: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన పినమల్ల సాయి కిరణ్ (24)



అనే యువకుడు మృతి చెందాడు. గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5116 రూపాయలను మృతుడి తండ్రి కొమరయ్యకు దహన సంస్కారాలకు గాను ఆర్థిక సహాయంగా అందజేశారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆపదలో అండగా ఉంటూ తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని సర్పంచ్ కిషన్ రావు తెలిపారు.

## చికిత్స పొందుతూ విద్యార్థి మృతి...

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన కేరళ స్కూల్ విద్యార్థి పోతరాజు రామచందర్ (14) పురుగుల మందు త్రాగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి శుక్రవారం తెలిపారు. మృతుడు కేరళ స్కూల్ కు వెళ్లకుండా అప్పుడప్పుడు గైర్హాజరవుతుండేవాడని, దీంతో తల్లిదండ్రులు క్రమము తప్పకుండా వెళ్లాలని మందలించడంతో పురుగుల మందు త్రాగి అస్వస్థతకు లోను కావడంతో పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య సేవలకు హైదరాబాద్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందగా, మృతి తండ్రి భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.



## పొలంలోకి దూసుకెళ్లిన ఆటో... తప్పిన ప్రమాదం...

వీణవంక, ప్రభాత వార్త: శంకరపట్నం మండలంలోని కల్వల గ్రామం నుండి వీణవంక మండలం వైపు వస్తున్న ఛార్జింగ్ ఆటో మధ్యలో అదుపు తప్పి పొలంలోకి దూసుకెళ్లడంతో అక్కడ ఉన్న రైతులు శ్రీపతి రామచంద్రం, మల్లేశ్శల సదయ్య లు వెంటనే బయటకు తీశారు. డ్రైవర్ ప్రమాదం నుండి బయట పడటంతో డ్రైవర్ ఊపిరి పీల్చుకున్నాడు. బయటకు తీసిన రైతులకు కృతజ్ఞతలు తెలిపాడు.






# సర్పంచ్ సాబ్.. ఊరు నుండి కోతులను ఎప్పుడు తరిమేస్తావ్..?

## గ్రామాల్లో కొత్త సర్పంచులకు గ్రామస్తుల మొర..

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

మన దేశంలో, మన రాష్ట్రంలో ఢిల్లీలో కుక్కలు, తెలంగాణ గల్లీల్లో కుక్కలు, కోతులు ప్రజల దయనందిన జీవితాలలో నిత్యం అడుగడుగున తారాస పడుతున్నాయి. కుక్కలు పసిపిల్లలపై దాడి చేసి కోరికి చంపిన సంఘటనల్లో కేసులు న్యాయస్థానాల వరకు చేరుకున్నాయి. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో మూడు దఫల్లో జరిగిన స్థానిక గ్రామపంచాయితీ ఎన్నికల్లో ఎక్కడ చూసిన గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులుగా పోటి చేసేవారు గ్రామ అభివృద్ధి మ్యానిఫెస్టోలో మన గ్రామంలో వానరాలు (కోతులు) వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, తాను సర్పంచ్‌గా ఎన్నికైతే గ్రామం నుండి కోతులను పట్టుకెళ్లి అడవిలో వదిలిపెడుతామని సర్పంచ్‌గా పోటి చేసిన అభ్యర్థులు బేషరతుగా మ్యానిఫెస్టోలో పొందుపర్చారు. ఆ మాటకు కట్టుబడి ఉన్న పోటి చేసిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో సర్పంచ్‌గా ఎన్నికైన 48గంటలలోపే గ్రామంలోని సుమారు 200కుపైగా కోతులను పట్టించి అడవిలోకి పంపించారు. మూడోదశలో ఎన్నికలు పూర్తికావడంతో ఎక్కడ చూసిన కరీంనగర్ జిల్లా పరిధిలో కోతులు గ్రామాలలో వీరవిహారం చేస్తూ పల్లెల్లో పెంకుటిల్ల ఇంటికప్పులను, పంటచేనులను, కూరగాయల మొక్కలను పండ్ల చెట్లను ధ్వంసం చేయడమే కాకుండా అనేక గ్రామాలలో పిల్లలపై, మహిళలపై దాడి చేసిన సంఘటనలు కోకోల్లలుగా ఉన్నాయి. ఈ నెల 11, 14, 17 తేదిలలో పంచాయితీ ఎన్నికలు ముగిసాయి. ఈ నెల 22వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా కొత్త సర్పంచులు ఆయా గ్రామాలలో పదవి బాధ్యతలు చేపట్టి కొలువుతీరనున్నారు. పాలన ఇంక మొదలుకాలేదు కానీ, ఊర్ల నుండి ముందుగా కోతులను తరిమివేయాలంటూ, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలంటూ ప్రజలు సర్పంచ్‌లుగా గెలిచిన అభ్యర్థులకు గుర్తు చేస్తున్నారు. దీనితో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు వారితో పోటి చేసి ఓడిపోయిన ప్రత్యర్థుల కంటే ఈ కోతిముకల తరిమివేత సవాల్.. కొలువుతీరనున్న కొత్త సర్పంచులకు అగ్నిపరీక్షగా మారింది. కోతుల మూకలే ప్రతిపక్షంగా మారడంతో ఆయా గ్రామాలలో ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన రోడ్లు డ్రైనేజీల కంటే " కోతుల రహిత గ్రామానికే " గ్రామస్తులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. కొత్తగా గెలిచిన సర్పంచులకు గ్రామాలలో ఓట్లేసిన ప్రజలకు వీధులు తిరుగుతూ, కృతజ్ఞతలు చెప్పుకోవడానికి ఎక్కడకు వెళ్లిన గ్రామాలలో కోతులే స్వాగతం పలుకుతున్నాయి. కోతులను గ్రామాల నుండి అటవి ప్రాంతానికి తరలించాలంటే భారతవన్యప్రాణి చట్టాలకు లోబడి వాటిని కోతులను పట్టే నిపుణులను తీసుకువచ్చి బంధించి సూదూర ప్రాంతంలోని అటవి ప్రాంతంలో వదలడమే ఏకైక మార్గమని మెజార్టీ ప్రజలు అంటుండగా, అల కాకుండా నాలుగు కొండెంగలను కొనుగోలు చేసి గ్రామాలలో వదిలివేయాలని మరికొందరు సూచిస్తున్నారు. దీనితో కొత్తగా ఎంపికైన సర్పంచులకు గ్రామంలో స్థానిక పాలనలేక రెండు సంవత్స రాలుగా పేరుకుపోయిన సమస్యలపై దృష్టి సారించాలో..? ఎన్నికలకు ముందు కోతులను తరిమేస్తామన్న మాటకు కట్టుబడి ఉండాలో.. కొత్తగా గెలిచిన సర్పంచులకు అగ్నిపరీక్షగా మారింది. ఎక్కడ చూసిన గ్రామాలలో కృతజ్ఞతలు చెప్పడానికి ఇండ్ల వద్దకు వచ్చిన సర్పంచ్‌లకు ప్రజలు మొట్టమొదటి సమస్యగా సర్పంచ్ సాబ్.. ఇచ్చిన మాట మర్చిపోకు.. మన ఊరు నుండి ఎప్పుడు తరిమేస్తావ్.. అంటూ గ్రామాలలో ప్రజలు సర్పంచులపై ప్రశ్నోప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.




# రాజకీయ యోగం లేకపోతే.. " ౦ " నే మిగులుతుంది..

## మూడో విడుత ఎన్నికలలో వింత సంఘటన..

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

గత రెండు సంవత్సరాలుగా స్థానిక పంచాయితీ ఎన్నికలు.. ఎప్పుడెప్పుడు వస్తాయా.. అంటూ కళ్లల్లో వత్తులు వేసుకుని చూసిన పల్లె రాజకీయాలు ఒక్కసారిగా ఎన్నికల నోటిఫికేషన్ మూడు విడుతల్లో జరుగుతుందని ఆదేశాలు జారి చేయడంతో తెలంగాణ పల్లెల్లోని ఆయా రాజకీయ పార్టీల నేతలు మహిష్మతి సామ్రాజ్యంపై యుద్దానికి సిద్దమైనట్లుగా కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన యువత రాజకీయాల్లో



| వరుస సంఖ్య | అభ్యర్థి పేరు | అనుబంధ పార్టీ పేరైనా ఉంటే రాసినరు | పోలయిన ఓట్ల సంఖ్య |
|---|---|---|---|
| 01 | గౌతమి బోడ | | 00 |
| 02 | | | 79 |
| 03 | బోడ విజయ | | 156 |
| 04 | | | 01 |
| 05 | | | 03 |

మొత్తం ఓట్ల సంఖ్య: 239
పోలయిన ఓట్లలో చెల్లుబాటు అయిన ఓట్ల సంఖ్య: 235

ఆరితేరిన వృద్దులు ఏవిధంగా అవకాశం దొరుకుతే ఆ విధంగా రాజకీయాలలో వారి వారి గ్రామాలలో ప్రజల సహకారంతో వారిదైన ఒక గుర్తింపుతో విజయం సాదించిన, ఓటమి పాలైన ఆ గ్రామాలలో వారి ఉనికిని చాటి చెప్పుకున్నారు. ఇది అంత బాగానే ఉంది. మూడోవ విడుత జరిగిన పంచాయితీ ఎన్నికలలో కరీంనగర్ పాత జిల్లాను ఆనుకుని ఉన్న వరంగల్ జిల్లాలోని కీర్యాతాండలో ఈ నెల 17న జరిగిన మూడోవ విడుత సర్పంచ్ ఎన్నికల పోలింగ్ సవ్యంగా సాగింది. ఈ కీర్యాతండాలో సర్పంచ్ అభ్యర్థులుగా వివిధ రాజకీయ పార్టీలు బలపర్చిన అభ్యర్థులు ఐదుగురు సర్పంచ్‌గా పోటిచేసారు. ఈ తండాలో 300 పైచిలుకు ఓటర్లు ఉండగా, 239 ఓట్లు పోలైయ్యాయి. భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థిగా బోద గౌతమి ఎన్నికల బరిలో నిలిచి, తనవంతుగా కృషి చేసింది. మధ్యాహ్నం రెండు తర్వాత ఎన్నికల ఫలితాలు అధికారులు వెల్లడించడంతో బోద గౌతమికి 0 ఓట్లు వచ్చాయి. దీనితో అందరు ఒక్కసారిగా అవాక్కయ్యారు. తన కుటుంబ సభ్యుల ఓట్లు.. తనను బలపర్చిన వారి ఓట్లు ఎలా పక్కదారి పట్టాయో ఏమో.. తెలియదు కానీ, కనీసం సర్పంచ్ అభ్యర్థి గౌతమి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రచార హాడవిడిలో పడి తనకు తాను ఓటు వేసుకోకుండా మర్చిపోయింది. సమయం దాటిపోవడంతో ఆమె ఓటు వేయలేపోయింది. ఎన్నికల ఫలితాలలో నోటాకు ఒక ఓటు పోలైంది కానీ, బోద గౌతమికి ఒక్క ఓటు కూడా రాకపోవడంతో ఆ ఊరు మొత్తం ఆశ్చర్యంలో మునిగిపోయింది. చుట్టుపక్క ప్రాంతాలలో ఈ సంఘటన చర్చానియాంశంగా మారింది. ఈ తండాలో బోద విజయ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి 156 ఓట్లు సాధించి విజయం పొందారు. ఎవ్వైన మనకు దక్కాలంటే కోతికైనా గీత సక్కగా ఉండాలంటారు పెద్దలు. రాజకీయంగా యోగం లేకపోతే " 0 " నే జీవితంలో మిగులుతుందని ఆ ప్రాంతంలోని ప్రజలు ఎన్నికలలో జరిగిన వింత సంఘటనపై కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. నిజంగా ఇది ఒక వింతే..

# బిజెపి పార్టీలో గెలిచిన కొత్త సర్పంచులను సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి..

## అర్బన్ పార్టే కాదు.. పంచాయితీలో పాగ వేసిన బిజెపి..

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*


చాలా కాలంగా భారతీయ జనతా పార్టీ పట్టణాలకు, మండల కేంద్రాలకు పరిమితమైన రాజకీయ పార్టీ అని, గ్రామాలలో వారు ఉనికి అంతంత మాత్రమేనని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు చేసే ఆరోపణలను కొట్టిపారేస్తూ.. ఇటీవల జరిగిన స్థానిక గ్రామ పంచాయితీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపర్చిన వార్డు సభ్యులు, సర్పంచ్ అభ్యర్థులు హుజురాబాద్ నియోజకవర్గంలని ఐదు మండలాల పరిధిలో అనేక గ్రామాలలో విజయం సాధించడంతో ఆ పార్టీ క్యాడర్‌లో ఉత్సాహం ఉరకలు వేస్తుంది. ఇటీవల మూడు దఫాలలో జరిగిన స్థానిక ఎన్నికలలో సర్పంచ్‌లుగా ఎన్నికైన అభ్యర్థులను శుక్రవారం నియోజకవర్గంలోని జమ్మికుంటలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావుల ఆధ్వర్యంలో కొత్త సర్పంచులకు అభినందనలు తెలిపి, ఘనంగా పూలమాలలతో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి, ప్రవీణ్‌రావులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, గ్రామ అభివృద్దిలోని ప్రతిపనిలో కేంద్ర ప్రభుత్వ పైసలేనని, ప్రజలు బలంగా విశ్వసించడంతోనే మొదటి, రెండోవ, మూడోవ విడుత పంచాయితీ ఎన్నికల ఫలితాలలో బిజెపి బలపర్చిన అభ్యర్థులు ఘన విజయం సాధించారని కృష్ణారెడ్డి, ప్రవీణ్‌రావులు అన్నారు. దేశంలో మోది ప్రభుత్వం పల్లెల అభివృద్దికి కట్టుబడి ఉందని, ఆ దిశలో భాగంగానే 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇన్నేళ్లుగా గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో మోది ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోనే గ్రామాల ముఖచిత్రం మారిందని కృష్ణారెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్దిని స్థానిక పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసాయని కృష్ణారెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. నాటి కేసీఆర్ సర్కార్ సర్పంచుల జీవితాలతో చెలగాటం ఆడిందని, ఎంతో మంది సర్పంచులు రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్నారని, మరికొంత మంది సర్పంచులకునే దయనియ పరిస్థితులు కల్పించారని జిల్లా నేత కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో, జిల్లాలో అభివృద్ధి కోసం పాటుపడే సర్పంచ్‌లకు అండగా నిలుస్తామని ఆయన అన్నారు. ఊకదంపుడు మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా గ్రామాల కోసం చేసిందేమిలేదన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్కరూపాయి కూడా ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన ఘనత రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్‌కు దక్కుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి, చక్కదిద్దే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. గ్రామల సమగ్ర అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని, ఆ దిశగానే బిజెపి సర్పంచులు గ్రామాలలో ప్రజల ఆశీస్సులతో విజయం సాధించారని మరింత అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ సమాకారంతో నియోజకవర్గానికి నిధులు సమకూరుస్తామని జిల్లా నేత గంగాడి కృష్ణారెడ్డి న్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన బిజెపి సర్పంచులు రాకం శ్రీనివాస్, వలిగే కళ్యాణి, ఉప్పు మహేష్, దాట్ల వీరస్వామి, భైరెడ్డి వెంకటరమణ రెడ్డి, ముషం సంగీత, మంథెన సుమలత, ఉప సర్పంచులు దొంతర వీణ రమేష్, లింగమూర్తి, చెట్ల అనిత పూరెళ్ల కుమార్, స్థానిక బిజెపి సీనియర్ నాయకులు వలిగే సాంబరావు, ఆకుల రాజేందర్, సంపెల్లి సంపత్‌రావు, కొలకాని రాజులతో పాటు వార్డు సభ్యులుగా ఎన్నికైన అనేక మంది ఘనంగా సన్మానం చేసారు.



# సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం...

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రం సర్పంచ్ దాసారపు సరోజన – రాజేందర్, ఉప సర్పంచ్ తాళ్ళపల్లి మహేష్, వార్డు సభ్యులు నీల శ్రీకాంత్, సజ్జూ నూతనంగా గెలుపొంది, ఎన్నికైనందున శుక్రవారం వీణవంక మజీద్ కమిటీ వారిని శాలువాలతో మజీద్ లో ఘనంగా సన్మానించారు.



# ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కేవలం రూ.8లక్షలు కేటాయిస్తారా..

### టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఉద్యోగులు ఘనంగా జరుపుకునే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు గతంలో రూ.47 లక్షలు వివిధ ఏరియాలకు కేటాయిస్తే ఈసారి జరగబోయే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కేవలం రూ.8 లక్షలు కేటాయించడం దారుణమని, ఈ చర్య సింగరేణి కార్మికుల ఆత్మగౌరాన్ని దెబ్బతీయటమే టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. ప్రెస్‌భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెస్సీ ఫుట్‌బాల్ 10 నిమిషాల ఆట కోసం సింగరేణి యాజమాన్యం రూ.10కోట్ల స్పాన్సర్షిప్ చేసిందని, సివిల్ అభయహస్తం పేరిట కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారని, అదేవిధంగా సింగరేణి సిఎస్ఆర్, డిఎంఎఫ్‌టి ఫండ్‌ల పేరిట వందల కోట్ల రూపాయలను వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు, వీధిలైట్ల పేరు మీద కార్మిక ప్రాంతాల్లో కార్మికుల క్వార్టర్లలో ఖర్చు చేయాల్సిన నిధులను ప్రభుత్వం నేరుగా దుర్వినియోగం చేస్తుందన్నారు. గతంలో ఆర్జీ 2 ఏరియాకు 2 లక్షల 80వేలు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కేటాయిస్తే ఇప్పుడు కేవలం 50 వేల రూపాయలు ఈ సంవత్సరం కేటాయించడం చూస్తే కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులతో పండుగల జరుపుకునే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మరిచిపోతున్నారని అన్నారు. కనీసం కొంతమంది ఉద్యోగులకు ఇచ్చే ఉత్తమ కార్మిక అవార్డులను కూడా ఇవ్వలేని పరిస్థితి దాపురించిందని, కార్మికులకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. కార్మికుల సంక్షేమం మరిచి, మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి నిధులను పట్టదారి పట్టిస్తూ వ్యవహరిస్తున్న పద్ధతిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే గతంలో లాగా ఏరియాకు మూడు లక్షల చొప్పున సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నిధులు కేటాయించి కార్మికులందరూ సంబరంగా జరుపుకునే విధంగా ఆవిర్భావ వేడుకలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, చెరుకు ప్రభాకర్ రెడ్డి, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, చెల్పూరి సతీష్, బేతి, చంద్రయ్య, అబ్బ శ్రీనివాస్ రెడ్డి, ముసుగుల అనిల్ రెడ్డి, మామిడి తిరుపతి, హరిప్రసాద్, బొడ్డు రమేష్, శశాంక్, మార్కు నరేష్, మహేందర్, కమలాకర్, శ్రీనివాస్, తిరుమల్ రవి, చంద్రశేఖర్, తిరుపతి, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 22న ఉచిత కంటి పరీక్షలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 22న లయన్స్ క్లబ్ ఆఫ్ జ్యోతినగర్ ప్రగతి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్ ఐ విజన్ కోఆర్డినేటర్ కొదాటి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక ఎన్టీపీసీ సాయి సేవా సమితి ప్రాంగణంలో ఈ శిబిరం కొనసాగుతుందని తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షల కోసం హాజరుకావాలని కోరారు. కంటి శుక్లాలు ఉన్నవారిని లయన్స్ క్లబ్ వారి బస్సులో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా తరలించి, అక్కడ శస్త్రచికిత్స నిర్వహించి, అనంతరం అదే బస్సులో తిరిగి తీసుకువస్తామని వివరించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఓకే గూటి పక్షులకు బ్రహ్మారథం

**తమ్ముడికి, అక్కకి పట్టం కట్టిన ప్రజలు**

**ఉపసర్పంచ్, వార్డ్ మెంబరుగా గెలుపు**

**కుమ్మరి కుంటలో వినూత్నమైన రిజల్ట్**

**హాట్ టాపిక్‌గా మారిన ఎన్నికల చిత్రం**

**గెలుపు గుర్రాలపై లుక్కేసిన పక్క గ్రామాలు**

జూలపల్లి, ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఒకే గూటి పక్షులకు ప్రజలు, ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. ఆవుల శ్రీనివాస్ యాదవ్ ను వార్డు మెంబరుగా గెలిపించి ఉపసర్పంచ్ చేశారు. అలాగే తమ్ముడవేణి రాధను వార్డు మెంబరుగా ఎన్నుకున్నారు. ఒకే కుటుంబం నుండి ఇద్దరు ప్రజా ప్రతి నిధులుగా ఎన్నిక కావడం పట్ల యాదవ కులస్తులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అక్క వార్డు మెంబరు, తమ్ముడు ఉపసర్పంచ్ అంటూ కుమ్మరి కుంట గ్రామ ప్రజలు సోషల్ మీడియా వేదికగా తమ తమ అభిప్రాయాలను తెలియజేస్తూ శుభాకాంక్షలు అందజేస్తున్నారు. కుమ్మరికుంట లో వినూత్నమైన రిజల్ట్ చూసి హాట్ టాపిక్ గా మారిన ఎన్నికల చిత్రం పై జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు ఆ గ్రామంపై ఒక లుక్కేయడం కొస మెరుపు.

## సింగరేణి దినోత్సవ ఏర్పాట్లపై ఆర్‌జి-I జీఎం సమీక్ష

గోదావరిఖని, ప్రభాత వార్త:



సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆర్‌జి-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 23న నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఆర్‌జి-1 జీఎం కార్యాలయం సేమినార్ హాల్‌లో అధికారులతో ఆయన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, శాఖల వారిగా కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగుల సన్మానం, సింగరేణి గృహాల ఎంపిక, వెల్ బేబి షో, క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం, ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలతో సింగరేణి దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జీఎం కే. చంద్రశేఖర్, ఏజెంట్లు జీడీకే-11 చిలుక శ్రీనివాస్, ఎల్. రమేష్, ప్రాజెక్ట్ అధికారి డి. రమేష్, ఈజీఎం (ఐఈ) ఆంజనేయులు, డీజీఎం వరప్రసాద్, జితేందర్ సింగ్, ఎసీఎంవో అంబిక, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు వేణు, అశోక్ రావు, ఈజీఎం రామ్మోహన్ రావు, డీజీఎం (ఫారెస్ట్) కర్ణ, డీవైపీఎం వేణు, సీఎంఓఏఐ ప్రతినిధి డి. శ్రావణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## నూతన డిజిఎం జియాలజిస్టుకు శుభాకాంక్షలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ-వన్ ఏరియాలోని ఎక్స్‌ప్లోరేషన్ విభాగానికి నూతనంగా డిజిఎం జియాలజిస్టుగా బాధ్యతలు స్వీకరించిన రమేశ్‌ను గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు పూల బోకే అందించి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ మాట్లాడుతూ.. ఎక్స్‌ప్లోరేషన్ విభాగంలో పనిచేస్తున్న ఏఐటియుసి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులను జియాలజిస్టు రమేశ్‌కు పరిచయం చేశారు. అలాగే కార్మికులకు సంబంధించిన సమస్యలను సానుకూల దృష్టితో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఆర్జీ-వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు ఎం.ఎ. గౌస్, సయ్యద్ సోహేల్, పొన్నాల వెంకటయ్య, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, డిపార్ట్మెంట్ కార్యదర్శి ఎం. సత్యనారాయణ, వెంకటేష్, ఎర్రగొల్ల చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎస్సీ ఉద్యోగుల సంఘం కన్వీనర్‌గా శనిగరపు అశోక్

### -ఆర్గనైజేషన్ ఇంచార్జిగా గడ్డం శంకర్ నియామకం

గోదావరిఖని, ప్రభాత వార్త:



సింగరేణి షెడ్యూల్డ్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రామగుండం ఏరియా-1 కన్వీనర్‌గా శనిగరపు అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోదావరిఖనిలో శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసు కున్నారు. అదే సమావేశంలో రామగుండం-1, రామ గుండం-2, రామగుండం-3 ఏరియాల ఆర్గనైజేషన్ ఇంచార్జిగా గడ్డం శంకర్‌ను నియమించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు బొంకూరి మోహన్, ప్రధాన కార్యదర్శి సోప్పదండి దుర్గాప్రసాద్ నూతనంగా నియమితులైన వారికి నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. సింగరేణి సంస్థలో షెడ్యూల్డ్ కులాల ఉద్యోగుల హక్కులు, సంక్షేమ పథకాల అమలు, సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. నూతన కన్వీనర్ శనిగరపు అశోక్ మాట్లా డుతూ.. ఉద్యోగుల ఐక్యతను బలోపేతం చేస్తూ, సంక్షేమ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ సర్పంచ్, ఉప సర్పంచ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ బలపరచగా గెలిచిన పెద్దకల్వల సర్పంచ్ పోల్ రాజు కనకమ్మ, సబ్బితం ఉప సర్పంచ్ మహేందర్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి మాజీ ఎమ్మెల్యే అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచ్‌లు నిబద్ధతతో పని చేయాలని, బిఆర్ఎస్ పార్టీ విధానాలను గ్రామ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సలేంద్ర రాములు, అంజయ్య, అజయ్, రావి, లింగయ్య, శ్రీనివాస్, సాయి తదితరులున్నారు.



## పిఎం శ్రీ స్పోర్ట్స్ అండ్ అన్యువల్ మీట్ ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట పాఠశాలలో పిఎంశ్రీ స్పోర్ట్స్ అండ్ అన్యువల్ మీట్ శుక్రవారం ప్రారంభం అయ్యింది. ముఖ్య అతిథిగా ఎఎంఓ డాక్టర్ పిఎం షేక్ హాజరయ్యారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో హౌసెస్ వారిగా విద్యార్థులకు కోకో పోటీలు నిర్వహించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో, అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ఆటలు ఆడడం వల్ల విద్యార్థులు శారీరకంగా, మానసికంగా బలంగా ఉంటారన్నారు. అప్పన్నపేట పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. పాఠశాల విద్యార్థులు మార్చి ఫస్ట్ అద్భుతంగా చేశారని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.పురుషోత్తం, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేల్పుల సురేందర్, కనకయ్య, లింగం శ్రీనివాస్, వాసంతి, తిరుపతి, వాసంతి, సోనీ, పద్మ, అనూష, అన్వేష్, అనిల్ తదితరులున్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలు

కేంద్ర నిధుల నుండి 15 కోట్లు విలువ చేసే పరికరాలు అంబులెన్స్ లు

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నడుస్తున్న ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రులు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అద్భుతమైన వైద్య సేవలను అందిస్తున్నాయని, సామాన్య ప్రజలు ప్రసూతి సేవల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ వైద్యశాలలను ఆశ్రయించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన రాగంపేట గ్రామ వార్డు సభ్యురాలు, యువ న్యాయవాది, గసికంటి సోనియాకుమార్ దంపతులను ఆయన సందర్శించి అభినందించారు. డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి అద్భుతమైన జానపద పాటలు రాసిన సోనియా ప్రభుత్వ వైద్యంపై భరోసాతో, ప్రభుత్వ ఆసుపత్రుల నాణ్యమైన ప్రసూతి సేవలను సమాజంలో ప్రచారం కల్పించడానికి ఇక్కడ బాబుకు జన్మనివ్వడం సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు సైతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకుంటూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నారని, అదే బాటలో విద్యావంతులు, యువత సామాన్యులను ప్రోత్సహించాలని కోరారు.గత ఆరేళ్లలో చొప్పదండి, కరీంనగర్ , హుజురాబాద్ సహా జిల్లాలోని వివిధ ప్రధాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సి ఎస్ ఆర్ తదితర నిధులు ద్వారా 15 కోట్ల విలువ చేసే వివిధ పరికరాలు



అంబులెన్సులు బెడ్లు కిట్లు అందజేశారని కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాల ద్వారా కోట్లాది రూపాయల నిధులు జిల్లా ఆరోగ్యశాఖకు రావడం ఆనందకరమని జిల్లాలోని వివిధ పరిశ్రమలు దాతలు, నాయకులు కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదర్శంగా ఇదే బాటలో నడుస్తూ ఆసుపత్రులకు సహాయం చేయాలని కృష్ణారెడ్డి కోరారు. అనంతరం గుమ్లాపూర్ ఆరోగ్య కేంద్రంలో నిరంతరం శ్రమిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను, సిబ్బందిని ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు. 24 గంటల పాటు గైనకాలజిస్టులు, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి సంకోచం లేకుండా ప్రజలు చొప్పదండి లేదా గుమ్లాపూర్ కేంద్రాలకు రావాలని ఈ సందర్భంగా వైద్యురాలు అరుణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్, నాయకులు రాపల్లి శ్రీనివాస్, గుండె వెంకటేష్, ఉడుత రాము, గసికంటి విశేష్, ఆస్పత్రి సిబ్బంది శోభ, రమ్యశ్రీ, శ్రీమతి రాజేశ్వరి, శారద కొమురమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త

## మల్యాలలో ఘనంగా కొరిమి కృష్ణస్వామి వర్ధంతి

మల్యాల , ప్రభాతవార్త



ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు, హైదరాబాద్ నగర తొలి మేయర్, అణగారిన వర్గాల ఆత్మబంధువు ,విద్యావేత్త, కొరిమి కృష్ణస్వామి 58 వ వర్ధంతిని శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కొరిమి కృష్ణస్వామి సేవాసమితి నాయకులు దొంతర వేణి శేఖర్, నీలం రవి ఆధ్వర్యంలో బ్లాక్ చౌరస్తాలో గల కృష్ణస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు,కార్యక్రమంలో పులి నరసయ్య పిట్టల శ్రీనివాస్, గడుగు సాయి,గడుగు రమ్ము, కీసర సాయి, చందు, గడుగు ఆంజనేయులు,రవి,ప్రశాంత్ నవీన్, గంగాధర్,గీకురు లక్ష్మణ్ ,రవి ,రుద్రవేణి రాజు,ఐతర వేణి రాజేశం,దొంతర వేణి గంగాధర్ పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి సంఘ సభ్యురాలికి బ్యాంకు రుణం అందించాలి

మల్యాల, ప్రభాత వార్త



అర్హత కలిగిన ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి బ్యాంకు రుణాలను అందజేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీలత అన్నారు, శుక్రవారం మల్యాల్లోని మండల సమాఖ్య లో జరిగిన వివోఎల ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ, ఈనెల 24 లోగా వారి వివరాలతో ఆయా సంఘాల ద్వారా డాక్యుమెంట్లను సమర్పించాలని వివో ఏ లను ఆదేశించారు, కార్యక్రమంలో జగిత్యాల లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, నంద్యాల బ్రాంచ్ మేనేజర్ పా, ఫీల్డ్ ఆఫీసర్ లఖన్, మల్యాల ఏపిఎం దేవరాజ్, సీసీల కృష్ణమోహన్, గంగరాజం సిబ్బంది లక్ష్మీనారాయణ, సరిత పాల్గొన్నారు


## నేడు మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి గణిత శాస్త్రం టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి పి మోహన్ టిఎంఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కానుగంటి రాజమౌళి ప్రధాన కార్యదర్శి సంఘునపట్ల సురేందర్ లు తెలిపారు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మోడల్ స్కూల్స్ కేజీబీవీ సంబంధిత పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులు ముగ్గురు చొప్పున హాజరు కావలసిందిగా కోరారు మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు టాలెంట్ టెస్ట్ ఉంటుందని పేర్కొన్నారు ఇక్కడ ఎంపికైన ప్రతిభావంతుల్ని జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని పేర్కొన్నారు సమయపాలన పాటించాలని సూచించారు

## మైనారిటీ నాయకునికి ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని పెద్దకుర్మ పల్లి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు నాలుగో వార్డు సభ్యులు మహమ్మద్ సల్మాన్ కు ఘనంగాసన్మానం చేశారు ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల శాఖ అధ్యక్షులు మొహమ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు వార్డు సభ్యులకు సేవలను అందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించాలని ఆయన సూచించారు ప్రభుత్వం చేపట్టే పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మస్తానాలి చొప్పదండిటౌన్ ప్రెసిడెంట్ వలి ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటి నుండే యూరియా బుకింగ్ పై రైతులకు అవగాహన

మల్యాల, ప్రభాతవార్త



వ్యవసాయ శాఖ ప్రత్యేకించి రైతుల సౌకర్యం ఏర్పడు చేసిన యాప్ ద్వారా ఇంటి నుండి ఎరువుల బుకింగ్ చేసుకునే సదుపాయంపై శుక్రవారం మల్యాల మండలం నూకపల్లి ముత్యంపేట , మానాల, తాటిపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు, కొత్తగా ఏర్పాటు చేసిన ఈ యాప్ ద్వారా ప్రతి రైతు వారికి దగ్గరలో ఉన్న సింగిల్ విండో సొసైటీ లేదా రిటైల్ డీలర్ వద్ద యూరియా పొందుటకు ఇంటి నుండే నమోదు చేసుకోవచ్చని రైతులు తమ పట్టా పాస్కొకు నెంబర్ ఎంట్రీ చేయగానే ఫోన్కు ఓటిపి వస్తుందని, దాంతో రైతు వివరాలు వెల్లడవుతాయని, దానికి అనుగుణంగా ఎంత విస్తృతంగా సాగు చేస్తే దానికి వీలుగా యూరియా నమోదు చేసి సంబంధిత స్టాక్ పాయింట్ పేరు సెలెక్ట్ చేయడం జరుగుతుందన్నారు, ఈనెల 22 నుండి కొత్తగా యాప్ విధానం అమలులోకి వస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు,

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గతంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు ఈ మేరకు 1989 1990 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఒకచోట కలుసుకొని ఆనందాలను పంచుకున్నారు ఆనాటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ విద్య బోధించిన గురువులను వారి జ్ఞాపకాలను మరోసారి గుర్తు తెచ్చుకున్నారు. అమెరికాలో స్థిరపడిన బాల్యమిత్రుడు నలుమాచు శ్రీరాం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య మిత్రులు దూస రాము, కత్తి రమేష్, పారుపెల్లి మనోహర్, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో చిన్ననాటి తీపి గుర్తులు జ్ఞాపకం చేసుకొని సంతోషంగా పండుగ వేడుకలలగా జరుపుకున్నామని ఆనందాలను వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు.. ముద్దం తిరుపతి, నార్ల నాగరాజు, పూదరి కన్నయ్య, కోడూరి క్రిష్ణమూర్తి, సిరిపురం ప్రేమ్ కుమార్, గోవులకంద అంజనేయులు, కల్లెం తిరుపతి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షులుగా పోలే శిరీష ఎన్నిక

**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన 12వ వార్డు సభ్యురాలు పోలే శిరీష జిల్లా వార్డు సభ్యుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు ఈ మేరకు జిల్లాలోని వార్డు సభ్యులు సమావేశమై పోలే శిరీష ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు వార్డు సభ్యులకు కూడా ప్రభుత్వం గౌరవవేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు



# జూనియర్ అసిస్టెంట్‌పై దురుసుగా ప్రవర్తించిన పంచాయతీ కార్యదర్శి

**ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లిన అధికారిణి**

చందుర్తి ప్రభాతవార్త

మహిళ అధికారిణి అని చూడకుండాదురుసుగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శి తీరూ వివాదస్పదంగా మారింది. చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలోపంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం సమావేశం జరిగింది. ఎన్నికల ఫండ్ పైఎంపీడీవో, ఎంపీవోల చర్చ జరుగుతున్న సమయంలో ఎన్నికల ఫండ్‌విషయమై పంచాయతీ కార్యదర్శులు అడగ్గా దీనిపై కార్యాలయంలోనేజూనియర్ అసిస్టెంట్ రమాదేవిని వివరణ ఇవ్వాలని ఎంపీడీవోరాధ ఆదేశించారు. దీనిపై స్పందించి రమాదేవి వివరించే లోపే మాకుసమాదానం చెప్పేందుకు మీరెవ్వరూ అంటూ బండపల్లి పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు ఆమేపై గొడవకు దిగినట్లు అక్కడున్న వారు తెలిపారు. దీంతో జూనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శికిమధ్య మాటమాట పెరిగి తారస్థాయికి చేరింది. అక్కడున్న వారందరూపంచాయతీ కార్యదర్శిని గొడవ వద్దని వారించిన కార్యదర్శి తగ్గకపోవడంతో అక్కడున్న సిబ్బంది పంచాయతీ కార్యదర్శి తీరుపైముక్కున వేలేసుకున్నారు. దీనిని తీవ్రంగా పరిగణించినా జూనియర్‌అసిస్టెంట్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికితీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ విషయమై ఎంపీవోప్రదీప్ కుమార్ ను వివరణ కోరగా ఎన్నికల ఫండ్ విషయమై ఇరువురిమధ్య వ్యక్తిగత దూషణ జరిగిందన్నారు.

## యూరియా కొనుగోలు యాప్‌పై రైతులకు అవగాహన

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులలో యూరియా కొనుగోలు యాప్పై మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శినిశుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కోసం రైతులు దుకాణాల వద్ద నిరీక్షంచాల్సిన అవసరం లేకుండాపారదర్శకంగా ఎరువుల పంపిణీ జరుగులానే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ ను తీసుకువచ్చిందన్నారు. యాప్ ద్వారా రైతు ఎక్కడి నుండి అయిన డిలర్ వయ్దూరియాను బుక్ చేసుకోవచ్చాన్నారు. రైతు యాప్లో సాగు చేసిన వివరాలు నమోదు చేస్తే అవసరమైన యూరియా కోటా యాప్లో కనిపిస్తుందన్నారు. ఇతవివరాలకు కోరకు వ్యవసాయ విస్తరణ అధికాలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రభాతవార్త కోనరావుపేట:



ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం డాక్టర్ వేణుమాధవ్‌కు మండల ఆశా వర్కర్లు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ గత 2 సంవత్సరాల నుండి సర్వే డబ్బులు ఇవ్వడం లేదని మళ్లీ సర్వే చేయమని ఆదేశిస్తున్నారు బిల్లులు చెల్లించేంత వరకు సర్వే చేయలేమని పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఆశలకు రెమ్యూనిరేషన్ చెల్లించలేదని వెంటనే చెల్లించాలని మా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించ లేకపోతే ఈనెల 23న ధర్నా చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు వరలక్ష్మి ్మ. ఉపాధ్యక్షురాలు జమున ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## కిష్టంపేట సర్పంచ్, పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మోకనపల్లి దేవరాజు, పాలకవర్గ సభ్యులను వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం శాలువాలతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని అభినందించారు. గ్రామ అభివృద్ధిలో నూతన పాలకవర్గం ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తిరెడ్డి, లక్ష్మారెడ్డి, లక్షీ ్మరాజం, పోతుగంటి రఘుపతి తదితరులు ఉన్నారు.



## గౌడ సంఘం ఆధ్వర్యంలో చందుర్తి సర్పంచ్‌కి సన్మానం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్ర సర్పంచ్ గా ఇటీవల ఎన్నికైన పులి సత్యంను మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా సన్మానించారు, గౌడ సంఘం నాయకులు కత్తి తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగుల శంకర్ గౌడ్,కళాకారుల సంఘం నాయకులు బొడ్డు రాములు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పులి సత్యం చందుర్తి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బలపరిచిన అభ్యర్థి గెలవడంతో చందుర్తి మండల కేంద్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పులి సత్యం కళాకారునిగా ఉంటూ కళారంగానికి ఎంతగానో కృషి చేశారన్నారు. భవిష్యత్తులో కూడా కళారంగానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ గౌడ్, పులి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు**

చందుర్తి ప్రభాతవార్త:



యూరియా బుకింగ్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి వ్యవసాయ అధికారి దుర్గారాజు పిలుపునిచ్చారు, చందుర్తి మండలంలో చందుర్తి, మరిగడ్డ, మల్యాల, మూడపల్లి రైతు వేదికల్లో సనుగుల, అనంతపల్లి గ్రామాల్లో త్వరలో అందుబాటులోకి రానున్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పైన రైతుల కు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా బుకింగ్ యాప్ పైన రైతుల కు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇట్టి యాప్ ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు,

## కాజీపేట రహమత్ నగర్‌లో క్రిస్మస్ వేడుకలు

కాజీపేట్ డిసెంబర్19(ప్రభాతవార్త)

కాజీపేట రహమత్ నగర్‌లోని బి.ఎల్.ఎం బాప్టిస్ట్ చర్చిలో కాజీపేట మండల ప్రేయర్ పోస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ,ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి అల్లుడు,విష్ణు రెడ్డి ముఖ్య అతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా విష్ణు రెడ్డి క్రిస్మస్ పండుగ,శాంతి,సోదరభావం,సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో పరస్పగౌరవం,ఐక్యత,పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.క్రిస్టియన్ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్,జక్కుల.రవీందర్,డాక్టర్ సెల్ చైర్మన్,శ్రవణ్,క్రిస్టియన్ మత పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బదిలీపై వెళ్లిన ఉద్యోగులను రప్పించాలని ఎమ్మెల్యేకు వినతి

వేములవాడ, ప్రభాతవార్త:

డిప్యూటేషన్, ట్రాన్స్‌ఫర్‌పై వెళ్లిన ఉద్యోగులను తిరిగి మాతృ సంస్థకు పంపించాల్సిన అవసరం ఉందని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ శుక్రవారం వినతి అందజేసింది. అదేవిధంగా పెన్షన్ డిపాజిట్లను ప్రభుత్వం ద్వారా పెంచే విషయంలో తగు చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొంది. సమస్యలకు పరిష్కారం అందించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపింది. వినతి అందజేసిన వారిలో దేవస్థానం యూనియన్ సభ్యులు, ఉద్యోగ సిబ్బందిపాల్గొన్నారు.

## సిపిఆర్‌పై ఆలయ ఉద్యోగులకు అవగాహన

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉద్యోగులకు సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సిఆర్‌ఆర్ ఇచ్చే విధానంపై ఈ శిక్షణ ఇచ్చారు. ఆలయ వసతి గృహం బీమేశ్వర సదన్ పార్కింగ్ ప్రదేశంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆలయ ఉద్యోగులు, ఎస్‌పిఎఫ్, హోంగార్డు సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ ఎలా చేయాలో వైద్యులు ప్రత్యక్షంగా చూపించి, వారితో ప్రాక్టీస్ చేయించారు. ఈ శిక్షణలో వైద్యులు డాక్టర్ నాగరాజన్ చాటవర్థి, డాక్టర్ చీకోటి సంతోష్, డాక్టర్ దివ్య, డాక్టర్ రాజేష్‌తోపాటు లయన్స్ క్లబ్ సభ్యుడు చీకోటి శ్రీనివాస్, ఆలయ డిఈ రఘునందన్, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ రామకృష్ణ రావు, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ తదితరులున్నారు.

## బిజెపి సర్పంచ్‌లకు సన్మానం

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం రామారావుపల్లె గ్రామ సర్పంచ్ నరాగుల వాణి గంగస్వామి, కొత్తపేట గ్రామ సర్పంచ్ గా ఉరిడి నరేష్, ఎన్గల్ ఉప సర్పంచ్ గా మ్యాకల జలంధర్ వివిధ గ్రామాల్లో వార్డు సభ్యులుగా గెలుపొందిన వారిని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో ముందుంటూ గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, చందుర్తి పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ నాయకులు సిర్రం తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్ పెట్టుబడుల రంగంలో భారత్‌దే

◉ఘనంగా ఎఫ్‌సీసీఐ అంతర్జాతీయ కాన్ఫరెన్స్

◉ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

◉నెదర్లాండ్స్ ఎన్‌ఆర్‌ఐలకు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఢల్లీలోని ఇండియన్ హాబిటాట్ సెంటర్‌లో రెండు రోజుల పాటు నెదర్లాండ్స్‌లో స్థాపితమైన ఫౌండేషన్ ఫర్ క్రిటికల్ ఛాయిసెస్ ఫర్ ఇండియా (ఎఫ్‌సిసిసిఐ) ఆధ్వర్యంలోఅంతర్జాతీయ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి లోక్‌సభ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కాన్ఫరెన్స్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన పెద్ద సంఖ్యలో భారత డయస్పోరా పాల్గొనగా, 'ఇండియా డయస్పోరా: డెడికేటెడ్ టు ది ప్రోగ్రెస్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై జరిగిన సెషన్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, భవిష్యత్ పెట్టుబడుల రంగంలో భారత్‌దేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక, వాణిజ్య, నూతన సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. వికసిత్ భారత్ 2047 రోడ్‌మ్యాప్ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని, ఈ దిశగా తెలంగాణ రైజింగ్ సమ్మిట్ ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. నెదర్లాండ్స్ భారత్ మధ్య బంధాలు విడదీయలేనివని పేర్కొన్న ఎంపీ, ఆ ప్రాంతంలో పారిశ్రామిక విప్లవాన్ని సృష్టిస్తున్న ఎఫ్‌సీసీఐ సభ్యుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఎఫ్‌సీసీఐ ద్వారా దేశ అభివృద్ధికి, దేశ రుణాన్ని తగ్గించే దిశగా చేపడుతున్న కార్యక్రమాలు గర్వకారణమన్నారు. దేశంలో కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణహిత ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ సంస్థ పర్యావరణ హితమైన బిల్డింగ్ మెటీరియల్, రూఫ్ సొల్యూషన్స్, సోలార్ రంగంలో అద్భుతాలు సృష్టిస్తోందని, సోలార్ టైల్స్ కు యూఎస్ పేటెంట్ లభించటం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఎఫ్‌సీసీఐ



అధ్యక్షులు అడ్వకేట్ జస్బీర్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మెమెంటోతో సత్కరించారు. ఎఫ్‌సీసీఐ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మాట్లాడుతూ, ఎఫ్‌సీసీఐ ఏర్పాటు చేసి 45 సంవత్సరాలు పూర్తవుతుండగా, ఈ ఏడాదితో భారత్ నెదర్లాండ్స్ స్నేహానికి 75 ఏళ్లు పూర్తవుతున్నాయని తెలిపారు. భారత సంతతి వారిగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతోనే ఈ కాన్ఫరెన్స్ నిర్వహించామని అన్నారు. పెట్టుబడుల పరంగా భారత్, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ప్రధాన గమ్యస్థానంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్యానెల్ డిస్కషన్‌లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి విధానాలను వివరించారు. అలాగే పర్యావరణహితంగా విశాఖ సంస్థ తీసుకువచ్చిన ఉత్పత్తులు అద్భుతమని ప్రశంసించారు. కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సముద్రాల సాయి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ బిడ్డగా ఎఫ్‌సీసీఐలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని, నెదర్లాండ్స్‌లో పారిశ్రామికవేత్తగా కొనసాగుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భారత్ నెదర్లాండ్స్ మధ్య ఆర్థిక, పారిశ్రామిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

---

# ప్రజాభిప్రాయ సేకరణలో లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భరోసా

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు లేవనెత్తిన సమస్యలు, అభ్యంతరాలకు తప్పనిసరిగా పరిష్కారం చూపుతామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. శుక్రవారం రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుకు సంబంధించి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్, బుధవారపేట రామాయపల్లి, అలాగే కమాన్పూర్ మండలంలోని జూలపల్లి, ములకలపల్లి,



వకీల్‌పల్లి గ్రామాల సమీపంలో మొత్తం 4,326 హెక్టార్ల విస్తీర్ణంలో 21 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష     ్యంగా ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌కు డీపీఆర్ రూపొందించినట్లు తెలిపారు. రాబోయే 40 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం కలగకుండా, రామగుండంలో ప్రతిపాదిత తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, సూచనలు, సలహాలన్నింటినీ నమోదు చేసి, వాటిని పర్యావరణ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీకి నివేదిక రూపంలో పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

---

# బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయుటకు సిద్ధం

డిప్యూటీ రిజనల్ హెడ్ శ్రీలత

జగిత్యాల బ్యూరో ప్రభాత అర్బన్ మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయుటకు యుబిఐ సిద్ధంగా ఉన్నది అర్హులైన ఎస్ హెచ్‌జి సంబందించిన లోన్ ప్రాసెస్ ఈ నెల 24 తేదీలోపు పంపాలని కోరారు. పిఎం వీధి వ్యాపారుల ఆత్మనిర్బర్ పథకము క్రింద వీధి వ్యాపారులకు రుణాలు మంజూరికి సమర్పించిన దరఖాస్తులు పరిశీలించి వెంటనే మంజూరు చేయుటకు కృషి చేస్తామని డిప్యూటీ రిజనల్ హెడ్ శ్రీలత తెలిపారు. ఎస్ హెచ్ జి గ్రూప్ రుణాలు లక్ష్యానికి అనుగుణముగా మంజూరి చేసిన రిసోర్స్ పర్సన్ లను అభినందించారు. ఈ సందర్భంగా మెప్మా ఏ ఓ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్ హెచ్ జి రుణాలు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని, వీధి వ్యాపారులు రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి రుణాలు మంజూరి చేయాలనీ యు బి ఐ బ్యాంకర్లను కోరారు. అనంతరం ఎల్ డి ఎంరాంకుమార్ మాట్లాడుతూ పట్టణములోని యూబి ఐ బ్యాంకుల లో ఎస్ హెచ్ జి రుణాల లక్ష్యానికి అనుగుణంగా కృషి చేసిన మెప్మా టి ఎం సి రజిత, ఆర్ పి లను అభినందించారు. ఈ బ్యాంకర్ల సమావేశానికి పట్టణములోని యు బి ఐ బ్యాంకు మేనేజర్లు భైరవ్ నాథ్, విశాల్, ప్రీతం, ప్రశాంత్, మెప్మా టి ఎం సి రజిత, మెప్మా ఆర్ పి లు, డి ఈ ఓ మమతా తదితరులు పాల్గొన్నారు.



---

# మంథని వార్త

## యేసు చూపిన మార్గంతోనే సమాజంలో శాంతి

పాస్టర్ కలవల సామ్యూల్

ముత్తారం, ప్రభాతవార్త:



యేసు చూపిన మార్గం నడిస్తే సమాజంలో శాంతి నెలకొంటుందని సీయోను చర్చి పాస్టర్ కలువల సామ్యూల్ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదన్నారు. క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం అడవి శ్రీరాంపూర్, ముత్తారం గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించి, క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తదనంతరం సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీయోను సంఘాల పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయారాజు, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసఫ్ మంథని ప్రసాద్, ఈర్ల సదానందం, పెద్దులు (తిమోతి), పారునంది కొమురయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

## తూము మరమ్మత్తు చేయాలి

-పెద్దాపూర్ బిజెపి నాయకులు,బిజెపి రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిభస్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ పెద్ద చెరువు కింద సుమారుగా 1000 ఎకరాల వరి సాగు చెరువు నుండీ నీటిని సరఫరా చేసే తూము ని కంట్రోల్ చేసే షర్టర్ విరిగి తూము కి అడ్డంగా పడి ఉంది. దీనివల్ల నీరు బయటకు రాక, పంట మొత్తం భూములు బీడుగా మారుతున్నాయి. సరైన పద్ధతిలో నీరు అందక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటి వరకు వాళ్ళు స్పందించలేదు. ఈ పంట కు కూడా నీళ్లు అందవు అని రైతులు ఆందోళన పడుతున్నారు. తహసీల్దార్ఈ విషయంలో జోక్యం చేసుకొని నీట మునిగిన తూము షర్టర్ ని రిపేర్ చేయించి నీరు బయటకు వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్ కి స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంకెండ్ల నర్సయ్య, 3 వార్డు సభ్యులు తీగల అశోక్, గూడూరి నరేష్ లు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లాలో నీ పలు ఆలయాల్లో కుంకుమ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారుపొలాసలోని108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయం,శ్రీ సూర్య ధన్వంతరి ఆలయాల్లో మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం బహుళ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో సుహాసినిలు లలితా సహస్రణామ పారాయణం, మణి ధ్విప వర్ణన చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేశారు.చెల్లం స్వరూప అమ్మవారి ఆలయంలో ఉన్న మరకత శ్రీచక్రానికి కుంకుమ పూజ భక్తి శ్రద్ధలతో చేశారు.అనంతరం అన్నప్రసాధ వితరణ చేశారు.ఈ కార్యక్రమములో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్,ఎన్నం కిషన్ రెడ్డి, మార రాజేశం, గంగాధర్,మహేందర్,పాంపట్టి సులోచన,ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన, రంగ స్వప్న,వనజ, గోపతి స్వప్న, లత, మానస,వోడనాలా లత, సుజాత,స్వాతి, స్రవంతి, రుచిత, నీరజ, సన్నిహిత, సుజాత, హర్షిని, త్రివేణి, వాణి, ఉషారాని, అర్చకులు శ్రీహరి, అజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## ప్రమాద బాధితుడికి మంత్రి లక్ష్మణ్ కుమార్ సాయం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణానికి చెందిన రేగుల రాజేందర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చులకోసం రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ.20 వేలు సాయం అందించారు. తీవ్రంగా గాయపడిన రాజేందర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టి విషయాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే మంత్రి రూ.20 వేలను సదరు కాంగ్రెస్ నాయకులకు పంపించి బాధితుడి కుటుం బానికి అందించాలని సూచించారు. దాంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్ , వేముల రాజేష్ లు రాజేందర్ తల్లికి అందజేశారు.

## జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల టీఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇటీవల జరిగిన గ్రామ పంచాయతి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఉద్యోగులందరికీ సమయానుకూలంగా తగు సూచనలు చేస్తూ ఎన్నిక ప్రక్రియ సజావుగా జరిగేలా చూసినందుకు జిల్లా కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలయజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్యప్రసాద్, ఐఎఎస్ గారు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఎన్నికలు మొత్తం పూర్తయ్యేంతవరకు అన్ని స్థాయిల ఉద్యోగులు సమన్వయంతో కష్టపడి పనిచేసినందుకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా ముగిసిందని అన్నారు. జిల్లా లోని ఉద్యోగులందరి సమిష్టి కృషి వలననే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా నాయకులు ఎండి. మహమూద్, సాహెద్ బాబు, రవీందర్, రాజేందర్, రవి కుమార్, రాములు, రాజేశం, సునీత్ కుమార్, ప్రమోద్, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి ్మ, అరుణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి నిర్వహణకు విరాళం

భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని కార్యక్రమ నిర్వహణ కోసం భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్ రూ.5116 విరాళంను ఆలయ ధర్మకర్త గండ్ర జ్యోతికి అందజేశారు. తన కుమార్తే లాస్యగౌడ్ అమెరికాలో జరిగిన మారథాన్‌లో పాల్గొని విజయం సాధించిన సందర్భంగా విరాళం అందజేసినట్లు తెలిపారు.

## యూరియా బుకింగ్‌పై రైతులకు అవగాహన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో శుక్రవారం యూరియా బుకింగ్ ఆప్ పై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్ యొక్క విధివిధానాలు మరియు యాప్ ద్వారా యూరియాను ఎలా బుక్ చేసుకోవాలనే విధానం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ బీజేపీ సర్పంచులకు సన్మానం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన 32 మంది సర్పంచులు , 30 మంది ఉప సర్పంచులు , 200 మంది వార్డు సభ్యులను సన్మానం చేశారు .సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథి బిజెపి సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జ్ గంగిడి మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్,మెరుగు హనుమంత్ గౌడ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ , కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతి రెడ్డి,సిరికొండ శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, బండ మల్లేశం, బర్కం లక్ష్మి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు , జిల్లా కార్యదర్శి కర్ని హరీష, జిల్లా మహిళా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, వివిధ మండలాల అధ్యక్షులు బిజెపి సేన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## ముక్కోటి ఏకాదశి ఉత్సవాల కోసం మంత్రికి ఆహ్వానం

ధర్మపురి, ప్రభాతవార్త:




ధర్మపురి లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో ఈనెల 30న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనుండగా, ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ, దేవస్థానం అధికారులు,పాలకవర్గం సభ్యులు రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను శుక్రవారం ఆహ్వానించారు. దేవస్థానం ఈవో శ్రీనివాస్,దేవస్థానం పాలకవర్గం చైర్మన్ జక్కు రవీందర్ , దేవస్థానం అర్చకులు, సిబ్బంది ఎమ్మెల్యే క్యాంప్ వద్దకు వెళ్లి , మంత్రిని కలిసి లక్ష్మీ నరసింహ స్వామి శేషవస్త్రాన్ని , ప్రసాదాన్ని ఆయనకు అందించి ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించారు.

## నూతన డిఎంహెచ్ఓ డా.శ్రీనివాస్‌కి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీఓలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

డిఎంహెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన డా. ఆకుల శ్రీనివాస్ ని టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం ఆఫీసర్ డా. అర్చన, మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఎనుగంటి రాజేశం, కార్యదర్శి కుతుబుద్దీన్, టిఎన్జీఓ జిల్లా నాయకులు ఎండి.మహమూద్, సాహెద్ బాబు, రవీందర్, రవికుమార్, సునీత్ కుమార్, శ్రావణి, అరుణ, రమేష్, భువనేశ్వర్, శ్రీధర్ ,శ్రీనివాస్, మురళీధర్, ఉద్యోగులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఓడినా.. ఎంపీటీసీ గెలుస్తా..!

◆పల్లెలో ముగిసిన స్థానిక సమరం

◆ఓడిన అభ్యర్థులు ఎంపీటీసీ పోటీకి సన్నద్ధం

◆గెలుపు కోసం సమీకరణాలు చేసుకుంటున్న వైనం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో సర్పంచి కోసం కష్టపడిన ఫలితం రాకపోయినా పర్వాలేదని మరో సమరానికి సన్నద్ధమవుతున్నారు. పల్లెల్లో మూడు విడుదల సర్పంచ్ ఎన్నికల సమరం ముగియడంతో, ఓడిపోయిన అభ్యర్థులు మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఎంపిటిసి స్థానాల్లో పోటీ చేసేందుకు సమీకరణలు చేసుకుంటున్నారు. ఈనెల 22న పంచాయతీ పాలకవర్గం కొలువుదీరిన నేపథ్యంలో, తదుపరి ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించడంతో ఓడిన అభ్యర్థులు గెలుపు కోసం తీసుకోవాల్సిన ప్రణాళికలు సిద్ధం చేసుకునే ప్రయత్నాల్లో తల మునుకలయ్యారు. సర్పంచ్ గా ఓడిపోయినప్పటికీ ప్రజల్లో తమపై ఉన్న సానుభూతితో తిరిగి ఎంపిటిసి స్థానాన్ని కైవసం చేసుకుంటామని ధీమాతో ఓడిన అభ్యర్థులు ఉన్నారు.ఎన్నో అంచనాలు, ఆశల నడుమ పలువురు నేతలు ఎన్నికల బరిలో దిగగా పలువురికి విజయం వరించగా,మరికొందరు ఓటమి పాలయ్యారు. అయితే ఓటమి చెందిన నిరాశ పడాల్సిన అవసరం లేదనే భావన పలువురిలో వ్యక్తమవుతోంది. పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోతేనేం ముందు ఎంపీటీసీ ఎన్నికలు ముందు ఉన్నాయి కదా. అందులో పోటీ చేసుకొని సత్తా చాటుదామని ఎవరికి వారు సర్ది చెప్పుకొని ముందుకు సాగుతున్నారు. సర్పంచ్ స్థానాల్లో పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థులు ఇక పరిషత్ ఎన్ని కల వైపుదృష్టి సారించారు. రెండు నెలల కిందట పరిషత్ ఎన్నికల నిర్వహణకు



ప్రభుత్వం సిద్ధం చేస్తుండగా, కోర్టు ఆదేశాలతో నిలిచిపోయింది. పంచాయతీలో పోటీచేసి ఓడిన అభ్యర్థులు ఎంపీటీసీ స్థానాల వైపు దృష్టి సారించారు.ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ మళ్లీ కొత్తగా తయారు చేయాలి ఉంది. అక్టోబరుకు ముందు రూపొందించిన రిజర్వేష న్లన్నీ తారుమారు కానున్నాయి. ఎన్ని కలకు సంబంధించిన ఆదేశాలు రాలేదని. వస్తే ప్రక్రియ సిద్ధం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికార యంత్రాంగం చెబుతున్నారు. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల్లో లక్షల్లో ఖర్చు చేసి అప్పుల ఊబిలో కోరుకుపోయారని, తిరిగి ఎంపిటిసి గా పోటీ చేసేందుకు సన్నిహితులు, మద్దతు దారులు వద్దని వారిస్తున్నప్పటికీ తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాల్సిందేనని పట్టుపడుతున్నట్లు సమాచారం. సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయిన సానుభూతి తమకు అనుకూలంగా మారే అవకాశం ఉందని అభ్యర్థులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఓడిన అభ్యర్థులు తిరిగి పోటీ చేసి ఎంపిటిసి ఎన్నికల్లో సత్తా చాటుతారో లేదో కొద్ది రోజులు వేచి చూడాల్సిందే మరి.

# పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

## రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్





ధర్మపురి ,ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలో హనుమాన్ వాడకు చెందిన ముప్పట్ల సుమలత కుటుంబానికి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిగా ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఇట్టి విషయంలో అధికారులు సైతం లబ్ధిదారులకు తగు సలహాలు సూచనలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన సుమలత కుటుంబ సభ్యులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మైనారిటీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





క్రైస్తవ మైనారిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుతెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో



జగిత్యాల శాసనసభ నియోజక వర్గంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు, వయో వృద్దులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా మంత్రిగా స్మశాన వాటిక కోసం స్థలాన్నీ కేటాయించడానికి రాష్ట్ర క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.క్రైస్తవ సోదరులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తామని అన్నారు.శనివారం ఎల్ బి స్టేడియం లో రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున క్రిస్మస్ డే వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు.జిల్లాలో ని 150 చర్చిలకు పండగ సుందరీకరణ కోసం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ వేడుకల్లో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా వారు క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిన గొప్ప వ్యక్తి యేసు ప్రభువుయేసు ప్రభువు వాక్యలను పాటించడం ద్వారా ప్రపంచం లో





యుద్ధాలు కొట్లాటలు ఉండవని పేర్కొన్నారు.సిఎస్ఐ చర్చి దగ్గర కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 50 లక్షలకు పైగా నిధులు,నియోజకవర్గం లో అన్ని చర్చలకు కూడా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.క్రైస్తవ సోదరులు కోసం స్మశాన వాటిక స్థలం కేటాయించడానికి ఒక బాధ్యతగా కృషి చేస్తామని అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజలకు టి.ఆర్ నగర్ వద్ద స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకల సందర్భంగా చర్చీల సుందరీకరణ కోసం నిధులు మంజూరు చేయటం అభినందనీయం అని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూక్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.ఏసు ప్రభువు ప్రేమ, ఆప్యాయత లను చూపిన మార్గాన్ని అందరం ఆచరించాలని తెలిపారు.క్రిస్మస్ వేడుకలు సామరస్యంగా, ఆనందం గా జరుపుకోవాలని తెలిపారు.ప్రభుత్వం అందించే మైనారిటీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందిస్తామని, అర్హులైన అందరు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఎండబ్ల్యూఓ చిత్రు, డి డబ్ల్యు ఓ.నరేష్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల రద్దీకి అనుగుణంగా

# ఏర్పాట్లు చేయాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

-శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనుల పురోగతిపై ఆరా

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు, భీమేశ్వర ఆలయంలో భక్తులకు మెరుగైన వసతుల కల్పన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుండి ఆర్ అండ్ బీ సీఈ, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో భక్తుల రద్దీ ఉంటుందని వివరించారు. దానికి అనుగుణంగా వసతులు కల్పించాలని ఆలయ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులపై ఆరా తీశారు. ఆయా పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

